http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

మంగళవారం 9 జూన్ 2026

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828



## తెలంగాణను తాకిన నైరుతి రుతుపవనాలు

- జోగులాంబ గద్వాల జిల్లాలోకి ప్రవేశం
- కేరళ, తమిళనాడు, కర్ణాటకలో పూర్తిగా విస్తరించిన నైరుతి పవనాలు
- ఏపీ, మహారాష్ట్రలో 30 శాతం విస్తరించిన నైరుతి రుతుపవనాలు
- జోగులాంబ గద్వాల జిల్లాలోకి ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు

హైదరాబాద్

తెలంగాణ రైతాంగానికి చల్లని కబురు అందింది. నైరుతి రుతుపవనాలు తెలంగాణలోని జోగులాంబ గద్వాల జిల్లాలోకి ప్రవేశించాయి. ఇప్పటికే బంగాళాఖాతం, కేరళ, తమిళనాడు, కర్ణాటకలో నైరుతి పవనాలు పూర్తిగా విస్తరించగా ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలో 30 శాతం విస్తరించాయి. ఒకటి రెండు రోజుల్లో తెలంగాణ వ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు విస్తరించనున్నాయి. ఈసారి కేరళ తీరాన్ని నాలుగు రోజులు ఆలస్యంగా తాకిన తెలంగాణలోకి మాత్రం సకాలంలో ప్రవేశించాయి. నైరుతి - మిగతా3లో

# చర్చకు సిద్ధమా!

- హైదరాబాద్‌లో లక్ష ఇళ్లు కట్టి పేద ప్రజలకు ఇస్తాం : సీఎం రేవంత్‌రెడ్డి
- దేశంలోని ప్రధాన నగరాల్లో కాలుష్యం, ట్రాఫిక్ సమస్యలు ఉన్నాయి
- నివాస అనుకూల నగరం హైదరాబాద్
- పాలనా సమన్వయం కోసమే జీహెచ్ఎంసీని 3 కార్పొరేషన్లుగా ఏర్పాటు చేశామన్న సీఎం రేవంత్ రెడ్డి
- బీజేపీ ఎంపీలు తెలంగాణకు ఏం తెచ్చారు
- మోదీ ఏం చేశారో? నేనేం చేశానో చర్చకు సిద్ధం: రేవంత్‌రెడ్డి



హైదరాబాద్:

ఔటర్ రింగు రోడ్డు లోపలి 1.34 కోట్ల మందికి మౌలిక వసతుల కల్పన, ఇతర అంశాల్లో పాలనా సమన్వయం కోసమే మూడు కార్పొరేషన్లు ఏర్పాటు చేశామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. సైబరాబాద్‌లో రూ. 1,674.74 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన సభలో పాల్గొని మాట్లాడారు. ఎన్నికలకు 6 నెలల ముందు రాజకీయాలు మాట్లాడుకుందామని, ఈ రెండేళ్లు కలిసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామని అన్నారు. సైబరాబాద్‌లో అనేక ఐటీ కంపెనీలు ఉన్నాయని, దేశ ఐటీ ఎగుమతుల్లో 16.77 శాతం హైదరాబాద్ నుంచే వెళ్తున్నాయని చెప్పారు. "దేశంలోని ప్రధాన నగరాలైన దిల్లీ, ముంబయి, కోల్‌కతా, చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ దేశ ఆర్థిక వ్యవస్థను నడిపిస్తున్నాయి. ఈ ప్రధాన నగరాల్లో కాలుష్యం, ట్రాఫిక్ సమస్యలు ఎక్కువగా ఉన్నాయి. - మిగతా3లో



## జూలైలో భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం

- కేంద్రమంత్రి పీయూష్ గోయెల్
- గత కొన్ని వారాలుగా ఇరుదేశాల ఉన్నతాధికారుల మధ్య చర్చలు ఊపందుకున్నాయి
- అందరూ ఊహించిన దానికంటే ముందే ఒక మంచి నిర్ణయం వెలువడే అవకాశం ఉంది
- ప్రస్తుతం చర్చలు సానుకూలంగా సాగుతున్నప్పటికీ కొన్ని సవాళ్లు ఇంకా ఎదురవుతూనే ఉన్నాయి

## సంక్షోభం వల్లే ఎల్‌పీజీ ధరల పెంపు అనివార్యమైంది

- కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి
- ఇటీవలే పెరిగిన గృహ వినియోగ వంట గ్యాస్ (ఎల్‌పీజీ) ధర
- ఈ పెంపుపై కేంద్ర ప్రభుత్వం కూడా బాధపడుతోందన్న కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి



## మృగశిరకార్తె చేపలకు భారీ డిమాండ్



- 200 శాతం పెరిగిన ధరలు
- అయినా జోరుగా కొనుగోళ్లు
- పలు జిల్లాల మార్కెట్లలో కిక్కిరిసిన జనం
- గోదావరిఖనిలో చేపల విక్రయాలతో సందడి వాతావరణం
- రేట్లు పెరిగినా కొనుగోలు చేస్తున్న ప్రజలు
- ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని కొనుగోళ్లు
- మృగశిర కార్తెకి చేపల ప్రసాదం



## 'ఐక్యతతో డీలిమిటేషన్ బిల్లును ఓడించాం


- ఇకపై అదే పోరాటాన్ని కొనసాగించాలి'
- ఇండియా కూటమి మీటింగ్‌లో ఖర్గే
- ఇండి కూటమి సమావేశం
- ప్రారంభోన్యాసం ఖర్గే కీలక వ్యాఖ్యలు
- కేంద్ర ప్రభుత్వంపై మండిపాటు



## ఇరాన్, ఇజ్రాయెల్ ఘర్షణపై భారత్ ఆందోళన

# 'జూన్' మాసం వెరీ కాస్ట్‌లీ?!

ఖరీఫ్ సాగుకు పెట్టుబడి ఖర్చులతో సతమతమవుతున్న రైతన్నలు
పిల్లల పాఠశాలల ఖర్చులతో ఉక్కిరిబిక్కిరవుతున్న తల్లిదండ్రులు
జూన్ నెలలోని ఖర్చుల సమస్యలను అధిగమించేందుకు నిపుణులు ఇచ్చే సలహాలివే



హైదరాబాద్

ప్రతి ఏటా జూన్ నెల వచ్చిదంటే చాలు పిల్లల చదువుల ఖర్చులతో తల్లిదండ్రులు, బదిలీల ఖర్చులతో ఉద్యోగులు పడే బాధలు, ఖరీఫ్ సాగుకు పెట్టుబడి ఖర్చులతో రైతులు పడే అవస్థలు మాటల్లో చెప్పలేము. దీనిని ఉద్దేశించి అనేక మంది ముందు నుంచే ప్రణాళికలు వేసుకుంటారు. ఇలా చేసే వారికి ఇబ్బందులు తక్కువగానే ఉంటాయి. అయితే ప్రణాళిక లేనివారు, ఆర్థిక ఇబ్బందులు ఉన్నవారు మాత్రం 'అమ్మో జూన్' అనే పరిస్థితులు నెలకొంటున్నాయి. వేసవి ఎండల నుంచి ఉపశమనం లభించింది అనుకునేలోపు అనేక రకాల ఖర్చుల భారంతో నెల మొత్తం ఉక్కిరి బిక్కిరి అవుతుంటారు. సరైన ప్రణాళికతో అడుగులు వేస్తే ఈ కష్టాలను సులువుగా అధిగమించొచ్చని నిపుణులు అంటున్నారు. మరి ఎలా ప్లాన్ చేసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం. ప్రైవేటు ఉద్యోగుల వేతనాలు, ఉపాధి శ్రామికులు, - మిగతా3లో

## 2028నాటికి అన్ని కోల్ బ్లాక్స్ మూసేస్తాం

- బొగ్గు వినియోగంలో చైనా, భారత్‌లదే పైచేయి
- బొగ్గునిల్వల్లో మనం 5వ ప్లేసులో ఉన్నాం
- బొగ్గు ద్వారానే 72 శాతం విద్యుత్ ఉత్పత్తి
- మీడియా సమావేశంలో బొగ్గు, గనుల మంత్రి కిషన్‌రెడ్డి



హైదరాబాద్

యూపీఏ పాలనలో అవినీతిమయంగా ఉన్న కోల్ సెక్టార్‌ను 12 ఏళ్లలో అనేక సంస్కరణలతో అభివృద్ధి పథంలోకి తీసుకువచ్చామని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్ ఫిల్మ్‌నగర్ ఎఫ్?ఎన్?సీసీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్న ఆయన బొగ్గు గనులశాఖకు సంబంధించి - మిగతా3లో

# ఐక్యతతో డీలిమిటేషన్ బిల్లును ఓడించాం

కాంగ్రెస్ నేతృత్వంలో దిల్లీ వేదికగా సోమవారం ప్రారంభమైన ఇండి కూటమి సమావేశంలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సహా ప్రతిపక్ష పార్టీల అగ్రనేతలు హాజరయ్యారు. ఈ భేటీలో కేంద్రంపై పోరాటంలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. ప్రజా సమస్యలే అజెండాగా ముందుకు సాగాలని విపక్ష నేతలు నిర్ణయించారు. రెండేళ్ల తర్వాత దిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో సమావేశమైన ప్రతిపక్ష నేతలు దేశంలో ప్రజాస్వామ్య విలువలను కాపాడుకుంటూ అందరూ కలిసి అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. కూటమి ఛైర్మన్, కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే ప్రారంభోన్యాసం చేశారు. పార్లమెంటులో రాజ్యాంగ (131 సవరణ) బిల్లు, డీలిమిటేషన్ బిల్లు, కేంద్రపాలిత ప్రాంతాల చట్టాల (సవరణ) బిల్లులను ఓడించడంలో కూటమి కనబరిచిన ఐక్యతను ఖర్గే ప్రశంసించారు. దేశం ఎదుర్కొంటున్న ఆర్థిక, సామాజిక, విదేశాంగ విధాన సవాళ్లను ప్రస్తావించారు. ాᐩ×= పేరుతో లక్షలమంది ఓటు హక్కులను కాలరాస్తున్నారని, దర్యాప్తు సంస్థలను పావులుగా వాడుకుంటూ కేంద్రం బీజేపీయేతర రాష్ట్రాలపై వివక్ష చూపిస్తోందని మండిపడ్డారు. పెరిగిపోతున్న నిత్యావసరాల ధరలు, నిరుద్యోగం, పరీక్షల వ్యవస్థ వైఫల్యం వల్ల యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు.



"ఇండియా బ్లాక్ నాయకుల ఈ సమావేశానికి మీ అందరికీ స్వాగతం పలుకుతున్నాను. ఈ కూటమి మూడేళ్ల మూడేళ్ల కిందట ఏర్పడింది. మన ముందున్న సమస్యలు మీ అందరికీ బాగా తెలుసు. అందుకే కాబట్టి నేను ఎక్కువసేపు మాట్లాడదలచుకోలేదు. 2026 ఏప్రిల్ 17న లోక్‌సభలో మనమందరం ఏకమై, డీలిమిటేషన్‌పై మోదీ ప్రభుత్వ దురుద్దేశపూర్వక బిల్లులను ఓడించి, మన ఐక్యతను,సంఘీభావాన్ని చాలా నిర్ణయాత్మకంగా ప్రదర్శించాము" అని అన్నారు.

**ఎజెండా ఏంటంటే?**

కూటమిలోని కొన్ని భాగస్వామ్య పక్షాల మధ్య ఇటీవల విభేదాలు తలెత్తడంతో ఈ సమావేశంపై ఉత్కంఠ నెలకొంది. అయితే సమావేశ ఎజెండా గురించి అడగ్గా విపక్ష నేతలను మీడియా అడగ్గా, దీనిపై కూటమి భాగస్వాములు సమష్టిగా నిర్ణయం తీసుకుంటాయని సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ తెలిపారు. ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించడమే అత్యంత ముఖ్యమని ఆయన అన్నారు. అయితే ఈ సమావేశంలో చర్చలకు సంబంధించిన మరిన్ని విషయాలను త్వరలోనే వెల్లడిస్తామని అఖిలేశ్ యాదవ్ చెప్పారు.

మరోవైపు, చాలా రోజుల తర్వాత జరుగుతున్న ఈ సమావేశం ప్రతిపక్షాలకు ముఖ్యమైనదని సీపీఐ ప్రధాన కార్యదర్శి డి. రాజా అన్నారు. అయితే దీనికి సంబంధించి ప్రత్యేకమైన అజెండా ఏమీ లేదని తెలిపారు. 'బీజేపీ హటావో, దేశ్ బచావో' పిలుపుతో ప్రతిపక్ష కూటమి ఏర్పడిందని గుర్తుచేసిన ఆయన, ప్రజలకు సంబంధించిన సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ భాగస్వామ్య పార్టీలు పరస్పర విశ్వాసం, గౌరవంతో ఎలా కలిసి పనిచేయగలవు? అనే దానిపై సమావేశంలో చర్చిస్తారని రాజా తెలిపారు.

**డీఎంకే దూరం కాకుండా చర్చలు**

ప్రతిపక్ష కూటమి సమవేశంపై ఎన్సీపీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్ సోమవారం బారామతిలో మీడియాతో మాట్లాడారు. ఇండి కూటమికి డీఎంకే దూరంకానుందని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో మిత్ర పక్షాల పార్టీల కీలక నాయకులతో త్వరలోనే సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇవాళ దిల్లీలో జరుగుతున్న సమావేశంలో కూటమిలోని సభ్యులు ఎలాంటి తీవ్రమైన నిర్ణయాలు లేదా చర్యలు తీసుకోకూడదని విజ్ఞప్తి చేయనున్నట్లు చెప్పారు.

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత కూటమికి డీఎంకే దూరం కానుందని వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో రానున్న 8 –15 రోజుల్లో కూటమికి చెందిన కీలక నేతలతో సమావేశం నిర్వహించి, సమస్యకు పరిష్కారం కనుగొనేందుకు ప్రయత్నిస్తామని పవార్ పేర్కొన్నారు. ఇలాంటి చర్చల వల్ల పరిష్కారం తప్పకుండా దొరుకుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కాగా, ఈ సమావేశంలో కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్, సోనియాగాంధీ, టీఎంసీ చీఫ్ మమతా బెనర్జీ, తేజస్వి యాదవ్, అఖిలేష్ యాదవ్, సుప్రియా సూలే, ఒమర్ అబ్దుల్లా, మెహబూబా ముఫ్తీ సహా 23 పార్టీల ప్రతిపక్ష నేతలు హాజరయ్యారు. అయితే ఇవాళ మధ్యాహ్నం కూటమి నేతలు ప్రెస్?మీట్ నిర్వహించనున్నారు. అయితే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ తమకు ద్రోహం చేసిందని ఆరోపించిన డీఎంకే ఈ సమావేశానికి దురంగా ఉంది. అలాగే ఇండి కూటమిలో తాము భాగం కాదని ఇప్పటికే ప్రకటించిన ఆప్? కూడా ఈ సమావేశానికి హాజరుకావడం లేదు.

# సంక్షోభం వల్లే ఎల్‌పీజీ ధరల పెంపు అనివార్యమైంది

ప్రపంచ సంక్షోభం కారణంగా ఎల్‌పీజీ ధరల పెంపు అనివార్యంగా మారిందని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు. గ్యాస్ సిలిండర్ ధరల పెంపు పట్ల కేంద్రం కూడా బాధపడుతోందని, అలాగే విచారం వ్యక్తం చేస్తోందని పేర్కొన్నారు. ఇంధన రవాణా సజావుగా సాగకపోవడం, చాలా పరిమిత వనరుల నుంచే ఎల్‌పీజీ లభించడం వంటి సమస్యలు ఉన్నాయని వెల్లడించారు. కర్ణాటకలోని ధార్వాడ్‌లో విలేకరులతో జరిగిన సంభాషణలో ప్రహ్లాద్ జోషి ఈ మేరకు వ్యాఖ్యానించారు.



**'ప్రపంచం తీవ్రమైన సంక్షోభాలతో సతమతమవుతోంది'**

"గ్యాస్ సిలిండర్ ధరల పెంపు పట్ల మేము కూడా చాలా బాధపడుతున్నాం, విచారం వ్యక్తం చేస్తున్నాం. కానీ మమ్మల్ని విమర్శించే ముందు ప్రతి ఒక్కరూ ప్రపంచవ్యాప్త పరిస్థితులను అర్థం చేసుకోవాలి. ప్రపంచం తీవ్రమైన సంక్షోభాల మధ్య సతమతమవుతోంది. రవాణా సజావుగా సాగకపోవడం, చాలా పరిమిత వనరుల నుంచే ఎల్‌పీజీ లభించడం వంటి సమస్యలు ఉన్నాయి. ఎల్‌పీజీ, పెట్రోల్/డీజిల్ వినియోగదారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసేందుకు ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని భారత ప్రభుత్వం సేకరణ వనరులను పెంచడానికి ప్రయత్నిస్తోంది. భారత్‌కు చాలా దూరంలో ఉన్న దేశాల నుంచి కూడా గ్యాస్, ఇంధన సేకరణ జరుగుతోంది. రవాణా ఖర్చులు ఎక్కువగా ఉన్నాయి. మూల ధర కూడా అధికంగా ఉంది. అలాగే 40–45 రోజుల రవాణా సమయం కారణంగా బీమా ఖర్చులు కూడా పెరిగాయి. కాబట్టి సామాన్యుల గురించి మాకూ ఆందోళన ఉంది. కానీ అదే సమయంలో గ్యాస్ ధరల పెంపు అనివార్యంగా మారింది. "

**అధికార పార్టీలో తీవ్ర అసంతృప్తి : ప్రహ్లాద్ జోషి**

అలాగే కన్నడనాట రాజకీయాలపై కూడా ప్రహ్లాద్ జోషి కీలక వ్యాఖ్యలు చేశారు. కర్ణాటకలోని అధికార కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి, బంధుప్రీతి, వర్గపోరుతో సతమతమవుతోందని ఆరోపించారు. అధికార పార్టీలో అంతర్గత అసంతృప్తి స్పష్టంగా కనిపిస్తోందని విమర్శించారు. కర్ణాటక సీఎంగా డీకే శివకుమార్ బాధ్యతలు చేపట్టిన వెంటనే ఒక మంత్రి రాజీనామా చేశారని, మరికొందరు బహిరంగంగానే తమ అసంతృప్తిని వ్యక్తం చేశారని గుర్తుచేశారు. డీకే సర్కార్ పాలన అంత సవ్యంగా లేదని ఈ పరిస్థితులే స్పష్టం చేస్తున్నాయని అన్నారు.

**పెరిగిన గ్యాస్ ధర**


ప్రపంచవ్యాప్తంగా ఇంధన వ్యయాలు పెరిగి ప్రభుత్వ రంగ చమురు సంస్థలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో గృహ వినియోగ వంట గ్యాస్ (ఎల్‌పీజీ) ధర సిలిండర్‌కు రూ. 29 మేర పెంచింది కేంద్ర ప్రభుత్వం. గత మూడు నెలల్లో ఎల్‌పీజీ ధర పెరగడం ఇది రెండోసారి. పశ్చిమాసియాలో ఘర్షణల కారణంగా ఇంధన సరఫరాకు అంతరాయం కలిగి అంతర్జాతీయంగా ఇంధన ధరలు పెరిగిన నేపథ్యంలో ఈ ఏడాది మార్చి 7న సిలిండర్‌పై రూ. 60 పెంచింది. మళ్లీ జూన్ 7న గ్యాస్ సిలిండర్ రేటును పెంచుతూ కేంద్ర సర్కార్ నిర్ణయం తీసుకుంది. తాజా రేటు పెంపునకు ముందు ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ సంస్థలు విక్రయించే ప్రతి ఎల్‌పీజీ సిలిండర్‌పై సుమారు రూ. 703 నష్టాన్ని చవిచూస్తున్నట్లు అంచనా.

**గ్యాస్ రేటు పెంపును సమర్థించుకున్న కేంద్రం**

కాగా, వంట గ్యాస్ ధరల పెంపును సమర్థించుకుంటూ కేంద్రం కీలక ప్రకటన చేసింది. పశ్చిమాసియాలో అవాంతరాల తర్వాత ఎల్‌పీజీ ధర గణనీయంగా పెరిగినా ప్రపంచంలో అతి తక్కువ ధర మన దేశంలోనే ఉందని వెల్లడించింది. ఇళ్లకు వంటగ్యాస్ సిలిండర్ సరఫరాకు రూ. 1,600కుపైగా ఖర్చవుతోందని పేర్కొంది. సౌదీ కాంట్రాక్ట్ ప్రైస్‌తో ముడిపడి ఇది మారుతుంటుందని వెల్లడించింది. హర్మూజ్ జలసంధి వద్ద ఏర్పడిన అంతరాయాల వల్ల గల్ఫ్ ప్రాంతం నుంచి సరఫరా తగ్గడంతో ఫిబ్రవరి నుంచి గ్యాస్ ఈ ప్రామాణిక ధర సుమారు 46 శాతం పెరిగిందని చెప్పింది. అయినప్పటికీ పాకిస్థాన్, నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంక వంటి పొరుగు దేశాల కంటే తక్కువ ధరకే భారత్‌లో వంట గ్యాస్ దొరుకుతోందని స్పష్టం చేసింది.

# ఇరాన్, ఇజ్రాయెల్ ఘర్షణపై భారత్ ఆందోళన

ఇరాన్–ఇజ్రాయెల్ మధ్య మళ్లీ ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో పశ్చిమాసియా ప్రాంతం మరోసారి అశాంతి దిశగా సాగుతోంది. పరస్పర దాడులు, క్షిపణి దాడులతో పరిస్థితి ఆందోళనకరంగా మారిన నేపథ్యంలో భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. వెంటనే ఉద్రిక్తతలను తగ్గించుకోవాలని, శాంతి స్థాపన కోసం జరుగుతున్న దౌత్య చర్చలను త్వరితగతిన పూర్తి చేయాలని అన్ని పక్షాలకు పిలుపునిచ్చింది. పశ్చిమాసియాలో తిరిగి దాడులు ప్రారంభం కావడం అంతర్జాతీయ సమాజానికి తీవ్ర ఆందోళన కలిగిస్తున్న విషయమని భారత విదేశాంగ శాఖ (ఎంఈఏ) సోమవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. ఇప్పటికే 100 రోజులకు పైగా కొనసాగుతున్న ఈ ఘర్షణలు భారీ ప్రాణ, ఆస్తి నష్టాన్ని కలిగించాయని తెలిపింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థతో పాటు ఇంధన సరఫరాలపై కూడా ఈ యుద్ధ ప్రభావం తీవ్రంగా పడుతోందని ఆందోళన వ్యక్తం చేసింది.



"పశ్చిమాసియాలో మళ్లీ దాడులు ప్రారంభం కావడం పట్ల భారత్ తీవ్ర విచారం వ్యక్తం చేస్తోంది. ఈ పరిణామాలు ప్రపంచ దేశాలన్నింటికీ ఆందోళన కలిగిస్తున్నాయి. 100 రోజులకు పైగా కొనసాగుతున్న ఈ ఘర్షణల వల్ల మానవతా సంక్షోభం మరింత తీవ్రరూపం దాల్చింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, ఇంధన సరఫరాలపై కూడా ప్రతికూల ప్రభావం పడుతోంది" అని విదేశాంగ శాఖ పేర్కొంది. అన్ని పక్షాలు వెంటనే ఉద్రిక్తతలను తగ్గించుకోవాలని, పౌరులకు ఎలాంటి హాని జరగకుండా చర్యలు తీసుకోవాలని భారత్ సూచించింది. ప్రస్తుతం కొనసాగుతున్న దౌత్య చర్చలను త్వరగా ముగించి శాంతి, స్థిరత్వం పునరుద్ధరించే దిశగా ముందుకు సాగాలని కోరింది.

ఇటీవల జరిగిన పరిణామాల్లో ఇజ్రాయెల్ పశ్చిమ, మధ్య ఇరాన్ ప్రాంతాల్లో వైమానిక దాడులు నిర్వహించింది. దీనికి ప్రతిస్పందనగా ఇరాన్ ఉత్తర ఇజ్రాయెల్‌పై క్షిపణి దాడులు చేపట్టినట్లు అంతర్జాతీయ మీడియా వెల్లడించింది. దీంతో రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. ఏప్రిల్‌లో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం తర్వాత ఇదే అతిపెద్ద ఉద్రిక్తతగా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. గత 24 గంటల్లో పలు నగరాలపై దాడులు, కీలక స్థావరాలపై వైమానిక దాడులు, భారీ స్థాయిలో క్షిపణుల ప్రయోగం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. దీంతో ప్రాంతీయ భద్రతపై ఆందోళనలు మరింత పెరిగాయి.

ఇక ఎర్ర సముద్రం ప్రాంతంలో పరిస్థితులు కూడా ఉద్రిక్తంగా మారుతున్నాయి. ఇరాన్ మద్దతు ఉన్న హౌతీ తిరుగుబాటుదారులు ఇజ్రాయెల్‌కు చెందిన నౌకల రాకపోకలను నిషేధిస్తున్నట్లు ప్రకటించినట్లు అంతర్జాతీయ కథనాలు వెల్లడించాయి. ప్రపంచ వాణిజ్యానికి కీలకమైన సముద్ర మార్గాల్లో ఇది కొత్త సవాళ్లను సృష్టించే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా ఇరాన్, ఇజ్రాయెల్ దేశాలు పరస్పర దాడులను నిలిపివేయాలని కోరినట్లు సమాచారం. రెండు దేశాలు సంయమనం పాటించి పరిస్థితిని మరింత ఉద్రిక్తం కాకుండా చూడాలని ఆయన సూచించినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి.

ఫిబ్రవరి చివర్లో ప్రారంభమైన ఈ ఘర్షణ ఇప్పటివరకు ముగిసే సూచనలు కనిపించకపోవడం ప్రపంచ దేశాలను కలవరపెడుతోంది. ముఖ్యంగా ఇంధన ఉత్పత్తి, సరఫరాలపై ప్రభావం పడటం వల్ల చమురు ధరలు పెరిగే అవకాశాలపై కూడా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అంతేకాకుండా ప్రాంతీయ భద్రత, వాణిజ్య మార్గాల రక్షణ, ప్రపంచ ఆర్థిక స్థిరత్వంపై కూడా ఈ యుద్ధం ప్రభావం చూపుతోంది. ఈ నేపథ్యంలో శాంతియుత పరిష్కారమే ఏకైక మార్గమని భారత్ మరోసారి స్పష్టం చేసింది. యుద్ధం కంటే దౌత్య చర్చల ద్వారానే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని పేర్కొంటూ, అన్ని పక్షాలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరింది. పశ్చిమాసియాలో శాంతి, స్థిరత్వం పునరుద్ధరణ కోసం జరుగుతున్న చర్చలు విజయవంతం కావాలని ఆకాంక్షించింది.

## జులైలో భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం



సుదీర్ఘకాలంగా చర్చల దశలో ఉన్న భారత్–అమెరికా ప్రతిష్ఠాత్మక వాణిజ్య ఒప్పందం తుదిదశకు చేరుకుంది. వచ్చే జూలైలో ఈ ఒప్పందానికి సంబంధించిన మొదటి విడత ప్రక్రియ పూర్తయ్యే అవకాశం ఉందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ప్రకటించారు. ఇటీవలి కాలంలో పన్నుల విషయంలో ఇరుదేశాల మధ్య స్వల్ప వివాదం తలెత్తినప్పటికీ చర్చలు మాత్రం వేగంగా సాగుతున్నాయని పేర్కొన్నారు. రెండు దేశాల మధ్య నెలకొన్న వివాదాలను పరిష్కరించుకుంటూ.. పరస్పర మార్కెట్ భాగస్వామ్యాన్ని పెంపొందించుకోవడమే ఈ ద్వైపాక్షిక ఒప్పందం ముఖ్య ఉద్దేశమని గోయల్ అభిప్రాయపడ్డారు. దీనివల్ల భారతీయ ఎగుమతిదారులకు అమెరికా మార్కెట్‌లో భారీ ప్రయోజనం చేకూరనుంది. గత కొన్ని వారాలుగా ఇరుదేశాల ఉన్నతాధికారుల మధ్య చర్చలు ఊపందుకున్నాయని, అందరూ ఊహించిన దానికంటే ముందే ఒక మంచి నిర్ణయం వెలువడే అవకాశం ఉందని ధీమా వ్యక్తంచేశారు. అంతకుముందు జూన్ 5న ఢిల్లీలో జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో అమెరికా వాణిజ్య విభాగానికి చెందిన పూర్తిస్థాయి బృందం పాల్గొందని గోయల్ గుర్తుచేశారు. ఆ భేటీలోనే ఒప్పందానికి అడ్డంకిగా ఉన్న చాలా అంశాలపై ఒక స్పష్టత వచ్చిందన్నారు. జూలై మధ్య నాటికి ఇరుదేశాల ఆర్థిక బంధాన్ని మరింత బలోపేతం చేసేలా మొదటి విడత ఒప్పందాన్ని అమలుచేసే స్థితికి చేరుకుంటామని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. నిజానికి ఈ ఏడాది ఫిబ్రవరిలోనే ఈ వాణిజ్య ఒప్పందంపై ఇరుదేశాల మధ్య ఒక ప్రాథమిక అవగాహన కుదిరింది. కానీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన కొన్ని పన్నుల నిర్ణయాలపై చట్టపరమైన సవాళ్లు ఎదురుకావడంతో చర్చలు కాస్త నెమ్మదించాయి. ఇటీవల ఢిల్లీలో జరిగిన అధికారుల భేటీ తర్వాతే మళ్లీ ఈ ప్రక్రియ వేగం పుంజుకుంది. ప్రస్తుతం చర్చలు సానుకూలంగా సాగుతున్నప్పటికీ కొన్ని సవాళ్లు ఇంకా ఎదురవుతూనే ఉన్నాయి. భారత్ నుంచి వచ్చే దిగుమతులపై అదనంగా 12.5 శాతం పన్ను విధించాలని అమెరికా గత వారమే ఓ ప్రతిపాదన తెచ్చింది. నిర్బంధ శ్రమ ద్వారా తయారయ్యే వస్తువుల దిగుమతులను అడ్డుకోవడంలో భారత్ తగిన చర్యలు తీసుకోలేదనే నెపంతో ఈ ప్రతిపాదన చేశారు. అయినప్పటికీ వాణిజ్య బంధాన్ని దెబ్బతీసుకోవద్దనే ఉద్దేశంతో ఇరుదేశాలు చర్చలను నిరంతరం కొనసాగిస్తున్నాయి. అమెరికా ప్రస్తుతం భారతదేశానికి అతిపెద్ద వాణిజ్య భాగస్వాములలో ఒకటిగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా సరఫరా వ్యవస్థలను సురక్షితం చేసుకోవడానికి దేశాలు ప్రయత్నిస్తున్న తరుణంలో ఈ ఒప్పందం భారత్‌కు ఎంతో కీలకం కానుంది. మంత్రి పీయూష్ గోయల్ చెప్పిన టైమ్‌లైన్ ప్రకారం అన్నీ సజావుగా సాగితే జూలై మధ్యకల్లా ఇరుదేశాల మధ్య సరికొత్త ఆర్థిక అధ్యాయం మొదలవుతుంది.

## అంగీకారంతో కూడిన శారీరక సంబంధం చెడు ప్రవర్తనకు సంకేతం కాదు



మేజర్ల విషయంలో భారత అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. పెళ్లి కాని ఇద్దరు వయోజనులు పరస్పర అంగీకారంతో శారీరక సంబంధాన్ని కలిగి ఉండడాన్ని చెడు ప్రవర్తనగా భావించకూడదని స్పష్టం చేసింది. ప్రేమ విషయంలో నమోదైన ఒక క్రిమినల్ కేసును విచారించిన జస్టిస్ మన్మోహన్, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు తీర్పు వెలువరించింది. అలాగే కేసులో తెలంగాణ పోలీస్ నియామక మండలికి కీలక ఆదేశాలు జారీ చేసింది. నియామక ప్రక్రియలో పరిగణించి ఉద్యోగం ఇవ్వాలని ఆదేశించింది. కేసు వివరాల ప్రకారం, పిటిషన్ దారుడు తన పొరుగింటి యువతితో కొన్నేళ్ల పాటు ప్రేమ సంబంధం కొనసాగించాడు. ఇద్దరి మధ్య ఉన్న ఆ సంబంధం తర్వాత వివాహ సంబంధంగా మారలేదు. దీంతో 2014లో వివాహం చేసుకుంటానని హామీ ఇచ్చి మోసం చేశాడంటూ అతడిపై కేసు నమోదైంది. అయితే తర్వాత ఇరువురు పరస్పర అంగీకారంతో రాజీకి వచ్చారు. 2015లో లోక్ అదాలత్‌లో ఆ వివాదం పరిష్కారమైంది. కేసును కొనసాగించేందుకు యువతి ఆసక్తి చూపలేదు. దీంతో వ్యవహారం అక్కడితో ముగిసింది. అయినప్పటికీ, ఆ కేసు నేపథ్యంలో అతడిపై నైతిక అపరాధం (మోరల్ టర్పిట్యూడ్) ముద్ర పడిందని భావించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీసు నియామక బోర్డు నియామకాన్ని రద్దు చేసింది. దీనిని సవాలు చేస్తూ అభ్యర్థి న్యాయస్థానాన్ని ఆశ్రయించాడు. తెలంగాణ హైకోర్టు సింగిల్ జడ్జి అతడి వాదనను సమర్థిస్తూ నియామకాన్ని మరోసారి పరిశీలించాలని ఆదేశించారు. ఆ తీర్పును సవాలు చేస్తూ అధికారులు అప్పీల్‌కు వెళ్లగా, చివరకు సుప్రీంకోర్టు కూడా అభ్యర్థికి అనుకూలంగా తీర్పు ఇచ్చింది.

**వివాహంతోనే ప్రేమ ముగియాలనే నియమం లేదు!**

ఈ సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. ప్రతి ప్రేమ సంబంధం వివాహంతోనే ముగియాలనే నియమం లేదని పేర్కొంది. కేవలం వివాహం జరగలేదనే కారణంతో ఒక వ్యక్తి మరొకరిని మోసం చేశాడని తేల్చేయడం సరికాదని స్పష్టం చేసింది. సంబంధం విఫలమైందంటే అది తప్పనిసరిగా మోసమే అని భావించలేమని పేర్కొంది. అదేవిధంగా, సంబంధంలో బెదిరింపులు లేదా ఒత్తిడి ఉన్నట్లు ఆధారాలు ఉంటే నియామక సంస్థలు అభ్యర్థి అర్హతపై సందేహాలు వ్యక్తం చేయవచ్చని ధర్మాసనం తెలిపింది. అయితే ప్రస్తుత కేసులో అలాంటి పరిస్థితులు ఏవీ కనిపించలేదని పేర్కొంది. యువతితో బలవంతంగా రాజీ ఒప్పందం చేసుకున్నట్లు ఎలాంటి ఆధారాలు లేవని స్పష్టం చేసింది.

**చట్టపరమైన పరిమితుల్లోనే!**

క్రిమినల్ న్యాయ వ్యవస్థలో ఒక వ్యక్తిపై ఆరోపణలు నిరూపితమయ్యే వరకు అతడిని నిర్దోషిగానే పరిగణిస్తామని సుప్రీంకోర్టు గుర్తు చేసింది. ఆరోపణలు ఉన్నాయనే కారణంతోనే అతడిని దోషిగా చూడలేమని తెలిపింది. ముఖ్యంగా మోసం జరిగిందా లేదా అనే విషయాన్ని సంబంధిత బాధితురాలు మాత్రమే వివరించగలదని పేర్కొంది. ఈ కేసులో యువతి స్వయంగా కేసును కొనసాగించేందుకు ఆసక్తి చూపకపోవడం, ఎలాంటి సాక్ష్యాలు సమర్పించకపోవడం, పైగా రాజీకి అంగీకరించడం వంటి అంశాలను ధర్మాసనం ప్రస్తావించింది. అలాంటి పరిస్థితుల్లో నియామక అధికారులు తమంతట తామే ఊహాగానాలు చేసి అభ్యర్థి వ్యక్తిత్వంపై చెడు అభిప్రాయం ఏర్పరచుకోవడం సమంజసం కాదని స్పష్టం చేసింది. సంబంధిత వ్యక్తుల వ్యక్తిగత జీవితాలకు సంబంధించిన అంశాలను చట్టపరమైన పరిమితుల్లోనే పరిశీలించాలని సుప్రీంకోర్టు సూచించింది. చట్టం నిషేధించని వ్యక్తిగత సంబంధాలను ఆధారంగా చేసుకుని ఒకరి ఉద్యోగ అవకాశాలను దెబ్బతీయడం సరైంది కాదనే సందేశాన్ని ఈ కేసులో తీర్పు ద్వారా అత్యున్నత న్యాయస్థానం ఇచ్చింది.

# తెలంగాణను తాకిన నైరుతి రుతుపవనాలు

-మొదటిపేజీ తరువాయి

ఆగమనంతో దక్షిణ తెలంగాణ జిల్లాల్లో వర్షాలు విస్తారంగా కురిసే అవకాశం ఉంది. జూన్ 4న కేరళలోకి ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు జూన్? 06 ఏపీలోని రాయలసీమ ప్రాంతంలోకి ప్రవేశించడంతో వర్షాలు కురుస్తున్నాయి. నైరుతి రాకకు ముందునుంచే తెలంగాణలోని పలు గ్రామాల్లో భారీగా వర్షాలు పడుతున్నాయి. రంగారెడ్డి జిల్లా షాద్?నగర్?లో వర్షానికి రహదారులు జలమయం అయ్యాయి. దీంతో వాహనదారులు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. ఎండ వేడికి ఇబ్బందులు పడుతున్న ప్రజలకు కాస్త ఉపశమనం కలిగింది. నైరుతి రుతుపవనాల ప్రభావం దేశ ఆర్థిక వ్యవస్థపై నేరుగా ఉంటుంది. అది ఎలా అంటే కొన్ని అంశాలను పరిశీలిస్తే మనకు లోతుగా అవగాహన వస్తుంది.

**వ్యవసాయ రంగానికి ఊతం**

భారతదేశంలోని ప్రధానంగా పండించే వరి, పత్తి, మిరప, వేరుశనగ, మొక్కజొన్న, చెరకు, పప్పుధాన్యాల సాగు పూర్తిగా ఈ కాలం వర్షాలపైనే ఆధారపడి ఉంటుంది. దేశంలో కోట్లాది మంది రైతులు, వ్యవసాయ కూలీల బతుకుదెరువు ఈ నైరుతి రుతుపవనాల కదలికలపైనే ఉంటుంది.

**నీటి వనరుల పునరుద్ధరణ**

ఈ కాలంలో కురిసే విస్తారమైన వర్షాల వల్ల ఎండిపోయిన బావులు, బోరుబావుల్లో భూగర్భ జలాలు పెరుగుతాయి. కృష్ణా, గోదావరి వంటి ప్రధాన నదులు, శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులు, గ్రామాల్లోని చెరువులు, కుంటలు ఈ వర్షాల వల్లే జలకళను సంతరించుకుంటాయి. వీటి వల్ల మత్స్య సంపద (స్థానిక వనరు) పెరిగి ఆదాయం సమకూరుతుంది. గ్రామాల్లోని చేతివృత్తులకు పని లభిస్తుంది.

**నీటితోనే బతుకు**

వర్షాల వల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో చాలా మార్పులు సంభవిస్తాయి. వానలకు చెరువులు నిండటంతో ప్రభుత్వం



ఉచితంగా వదిలే చేప పిల్లలు వేగంగా పెరుగుతాయి. ఇది మత్స్యకారుల కుటుంబాలకు భారీ ఆదాయాన్ని ఇస్తుంది. భూమిలో తేమ పెరిగి తాటి, ఈత చెట్లు ఏపుగా పెరుగుతాయి. దీంతో గీత కార్మికులకు ఉపాధి మరింత మెరుగవుతుంది. రైతులు సాగుకు ఉపయోగించే పనిముట్ల మరమ్మతుల అవసరం పడుతుంది. దీంతో విశ్వబ్రాహ్మణులకు ఉపాధి పెరగడంతో ఆదాయం పొందుతారు. ఇలా ఒక్కటి కాదు గ్రామంలో ఉన్న అన్ని సామాజిక వర్గాల వారికి, చేతి వృత్తులకు నీటితో వీడదీయలేని అనుబంధం ఉంది.

**ఆర్థిక వ్యవస్థకు బలం**

ఈ వానల వల్ల పంటలు ఉత్పత్తి జరగుతుంది. దేశంలో తగినంత ఆహార ధాన్యాలు ఉంటే ఆహార కొరత రాకుండా ఉంటుంది. దీని వల్ల దేశంలో ఆహర కొరత ఉండదు. పంటలు బాగా పండితే మార్కెట్‌లో నిత్యావసర వస్తువుల ధరలు సామాన్య మానవుడి కొనుగోలు శక్తికి తగినట్లుగా అదుపులో ఉంటాయి.

**పర్యావరణం, విద్యుత్ ఉత్పత్తి**

జలాశయాల్లో నీటి నిల్వలు పెరగడం వల్ల తక్కువ ఖర్చుతో జలవిద్యుత్ ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో థర్మల్? విద్యుదుత్పత్తి తగ్గి బొగ్గు మండిచడం తగ్గుతుంది. దీని వల్ల కాలుష్యం తగ్గి పచ్చదనం పెరుగుతుంది. ఇంకా అనేక లాభాలు ఉన్నాయి. కండలు కరిగే వేసవి కాలం తర్వాత వచ్చే నైరుతి గాలులు భూతాపాన్ని తగ్గించి, పకృతి మొత్తాన్ని పచ్చదనంతో నింపుతాయి. ఇది ఒకరకంగా అద్భుతమైన శక్తి అనే చెప్పాలి.

# 2028నాటికి అన్ని కోల్ బ్లాక్స్ మూసేస్తాం

-మొదటిపేజీ తరువాయి

పలు అంశాలను వెల్లడించారు. ప్రపంచంలోనే భారత్ కోల్ ఉత్పత్తి, వినియోగంలో రెండో స్థానంలో ఉందని, మన దగ్గర నిల్వల ప్రకారం ప్రపంచంలో ఐదో స్థానంలో ఉన్నట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం దేశంలో 72 శాతం విద్యుత్ థర్మల్ పవర్ ప్లాంట్ ద్వారానే ఉత్పత్తి అవుతుందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. భారీ స్థాయిలో బొగ్గును ఉత్పత్తిని చేస్తూ దేశంలో సరికొత్త రికార్డులను నమోదు చేస్తున్నామని కేంద్రమంత్రి తెలిపారు. నూతన భారత నిర్మాణంలో బొగ్గు రంగం కీలకపాత్ర పోషిస్తుందని కిషన్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ హయాంలో కోల్ అంటే స్కామ్స్, అవినీతి, అనిశ్చితికి కేరాఫ్‌గా ఉండేదని, అప్పటి బొగ్గు గనుల మంత్రి జైలుకు వెళ్లారని గుర్తు చేశారు. రూ.1.89 లక్షల కోట్ల బొగ్గు స్కామ్ జరిగిందని కాగ్ నివేదిక ఇచ్చిందన్న ఆయన కాంగ్రెస్ హయాంలో ఇచ్చిన కోల్ మైన్స్‌ను సుప్రీంకోర్టు రద్దు చేసిందని తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బొగ్గు రంగంలో కీలక సంస్కరణలు తెచ్చినట్లు వెల్లడించారు.

అతిపెద్ద బొగ్గు ఉత్పత్తి కంపెనీ : 12 ఏళ్లలో ఒక్క అక్రమం జరగకుండా చర్యలు చేపట్టామని, ప్రపంచంలో బొగ్గు ఉత్పత్తి చేసే రెండో అతిపెద్ద దేశంగా భారత్ నిలిచిందని కిషన్ రెడ్డి తెలిపారు. బొగ్గు వినియోగంలోనూ చైనా తర్వాత భారత్ రెండో స్థానంలో ఉందని పేర్కొన్నారు. బొగ్గు నిల్వలు ఉన్న దేశాల్లో భారత్ ఐదో స్థానంలో ఉందన్న కిషన్‌రెడ్డి కోల్ ఇండియా ప్రపంచంలోనే అతిపెద్ద బొగ్గు ఉత్పత్తి కంపెనీ అని స్పష్టం చేశారు. ప్రస్తుతం 426 గనుల్లో బొగ్గు ఉత్పత్తి జరుగుతోందని దేశ చరిత్రలో తొలిసారి బిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తితో రికార్డు సాధించామన్నారు.



ప్రస్తుతం 189 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. అండర్‌గ్రౌండ్ కోల్ గ్యాసిఫికేషన్‌పై అధ్యయనం చేస్తున్నామని, ఇందుకోసం ఈనెల 11న ప్రైవేట్ కంపెనీలతో చర్చించనున్నట్లు పేర్కొన్నారు. 2028 నాటికి అన్ని కోల్ బ్లాక్స్ మూసేస్తామన్న ఆయన క్రిటికల్ మినరల్స్ మిషన్ ప్రయోగానికి రూ.1,500 కోట్లు కేటాయిస్తామన్నారు. అర్జెంటీనాలో 6 క్రిటికల్ మినరల్స్ బ్లాక్స్ తీసుకున్నామని, తమ ప్రభుత్వం వస్తే సింగరేణి కార్మికుల ఆదాయపన్ను చెల్లిస్తామని ప్రకటించారు. డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ క్రియేట్ చేశామని తెలిపారు. 24 క్రిటికల్ మినరల్స్‌ను దిగుమతి చేసుకుంటున్నట్లు చెప్పారు.

"నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 12 ఏళ్లలో అనేక రకాల సంస్కరణలు తీసుకొచ్చాం. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రిగా రెండేళ్లుగా పని చేస్తున్నా. బొగ్గు గనుల శాఖ ద్వారా నేరుగా 5 లక్షలు, పరోక్షంగా 25 లక్షల మందికి ఉపాధి లభిస్తుంది. రైల్వేకు 51 శాతం ఆదాయాన్ని బొగ్గు గనుల శాఖ ద్వారా కల్పిస్తున్నాం. దేశంలో ఉత్పత్తి అవుతున్న విద్యుత్తులో 72శాతం బొగ్గు ఆధారంగానే వస్తుంది. విద్యుత్తు కోతలు లేని నవ భారత నిర్మాణంలో బొగ్గు ప్రధాన భూమిక పోషించింది. కాంగ్రెస్ హయాంలో బొగ్గు కుంభకోణాలు జరిగేవి. సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను పాటిస్తూ అనేక సంస్కరణలు తీసుకువచ్చాం. ప్రపంచంలోనే భారత్ కోల్ ఉత్పత్తి, వినియోగంలో రెండో స్థానంలో ఉంది. మన దగ్గర నిల్వల ప్రకారం ప్రపంచంలో ఐదో స్థానంలో ఉన్నాం" -కిషన్ రెడ్డి, కేంద్ర బొగ్గు, గనుల

# చర్చకు సిద్ధమా!

-మొదటిపేజీ తరువాయి

కాలుష్యం వల్ల ఢిల్లీలో స్కూళ్లు, ప్రధాని కార్యాలయాన్నే మూసేశారు. మన హైదరాబాద్ నివాసానికి అనుకూలంగా ఉంది. పెద్ద నగరాలకు ఉన్న సమస్యలు హైదరాబాద్‌లో లేకుండా చూసేందుకు నిపుణులతో కమిటీ వేశాం. మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలో భవిష్యత్తు తరాలకు ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నాం.

దేశంలో 6 పెద్ద (ఢిల్లీ, ముంబయి, కోల్‌కతా, చెన్నై, బెంగళూర్, హైదరాబాద్) నగరాలే దేశ ఆర్థిక వ్యవస్థను నడిపిస్తున్నాయని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఢిల్లీలో వాతావరణం ఎలా ఉందో చూశామని, కాలుష్యం వల్ల ఢిల్లీలో స్కూళ్లు, ప్రధాని కార్యాలయాన్నే మూసేశారని పేర్కొన్నారు. దేశంలోని అన్నీ ప్రధాన నగరాల్లో కాలుష్యం, ట్రాఫిక్ సమస్యలు ఉన్నాయన్న ఆయన హైదరాబాద్ మాత్రం నివాసానికి అనుకూల నగరమని కొనియాడారు. పెద్ద నగరాల్లో ఉన్న సమస్యలు ఇక్కడ లేకుండా చేసేందుకు నిపుణులతో కమిటీ వేశామని, పాలనా సమన్వయం కోసమే 3 కార్పొరేషన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సైబరాబాద్ కార్పొరేషన్‌లో ఐటీ కంపెనీలు ఉన్నాయని, దేశ ఐటీ ఎగుమతుల్లో 16.77 శాతం హైదరాబాద్ నుంచే సేవలందిస్తున్నాయని పేర్కొన్నారు. అంతకు ముందు రూ.1674.74 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు సీఎం రేవంత్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. ముందుగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ భవనం, మియాపూర్‌లో ద్విముఖ పైవంతెన, 2 అండర్‌పాస్‌లు, మియాపూర్ నుంచి ఆల్విన్ ఎక్స్ రోడ్ వరకు ఆరు వరుసల ద్విముఖ పైవంతెన, శేరిలింగంపల్లి రైల్వేస్టేషన్ వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం మియాపూర్ లక్ష్మీనగర్‌లో బహిరంగ సభలో పాల్గొని మాట్లాడారు. "తెలంగాణలో 8



మంది బీజేపీ ఎంపీలు గెలిస్తేనే మోదీ ప్రధానమంత్రి అయ్యారు. తెలంగాణ ప్రయోజనాలపై మీరు మోదీని అడగరా మూసీనది ప్రక్షాళన కోసం అనుమతులు తీసుకురమ్మంటే అది చేతకాదు. కిషన్‌రెడ్డి ప్రధానమంత్రి మోదీని అడగాలి. ప్రాణహిత-చేవేళ్ల ప్రాజెక్టులో తుమ్మిడిహెట్టి నిర్మాణం చేయాలంటే మహారాష్ట్ర ముఖ్యమంత్రితో చర్చిద్దామంటే అడ్డుపడుతున్నది మీరు కాదా? ఎందుకు అడ్డుకుంటున్నారు"

**బీజేపీ ఎంపీలు తెలంగాణకు ఏం తెచ్చారు**

ఎన్నికలకు 6 నెలల ముందు రాజకీయం మాట్లాడుకుందామని, ఈ రెండేళ్లు అందరం కలిసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ నుంచి 8 మంది ఎంపీలను పంపిస్తేనే మోదీ ప్రధానమంత్రి అయ్యారని అన్నారు. 8 మంది బీజేపీ ఎంపీలు రాష్ట్రానికి ఏం తీసుకొచ్చారని ప్రశ్నించారు. బీజేపీ ఎంపీలు గుజరాత్‌కు గులాంలా ఎందుకు పనిచేస్తున్నారని ఆయన నిలదీశారు. ఇక్కడ ఉన్న ప్రజలు మీకు ఓట్లు వేయలేదా? అని ప్రశ్నించారు. రెండేళ్లలో ఏం చేయలేదని తనను అడుగుతున్నారని ముందు మీరేం చేశారో చెప్పాలని సీఎం డిమాండ్ చేశారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలంగాణకు నీటి పారుదల ప్రాజెక్టు నిధులు రాకుండా అడ్డుపుల్ల పెట్టారని ధ్వజమెత్తారు. సబర్మతి, గంగా, యమున ప్రక్షాళన చేస్తే ఆహా ఓహో అంటున్న వీళ్లు మూసి ప్రక్షాళనకు సహకరించమని బీజేపీ ఎంపీలు అడగాలి కదా అని చెప్పారు.

**నేను ఒప్పిస్తే ఆయన ఆపుతున్నారు**

తాను ఢిల్లీకి వెళ్లిన 3 రోజుల తర్వాత కిషన్‌రెడ్డి వెళ్లి అన్ని పనులకు అడ్డుతగులుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. ఢిల్లీకి ఇద్దరం కలిసి వెళదాం అంటే కిషన్‌రెడ్డి రావట్లేదన్నారు. తాను మోదీని కలిసిన 3 రోజుల తర్వాత కిషన్‌రెడ్డి కలుస్తున్నారని, తాను ఏ కేంద్రమంత్రిని కలిస్తే 3 రోజుల తర్వాత కిషన్‌రెడ్డి వెళ్లి కలుస్తున్నట్లు చెప్పారు. తాను వెళ్లి ప్రాజెక్టుల కోసం ప్రధానిని, కేంద్రమంత్రులను ఒప్పిస్తే, నిధులు, ప్రాజెక్టులు ఇస్తే కాంగ్రెస్‌కు, రేవంత్‌రెడ్డి పేరు వస్తుందని కిషన్‌రెడ్డి కర్ర అడ్డం పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లు సీఎంగా పనిచేసిన వ్యక్తి ఇప్పుడు ఫామ్‌హౌస్‌లో పడుకున్నారని సీఎం రేవంత్ రెడ్డి పరోక్షంగా కేసీఆర్?పై వ్యంగ్యాస్త్రాలు విసిరారు. 12 ఏళ్లుగా ప్రధాని మోదీ ఏం చేశారో రెండేళ్లు సీఎంగా తాను ఏం చేశానో చర్చకు సిద్ధమన్నారు. గాజులరామారంలో వంద ఎకరాల్లో అంతర్జాతీయ బస్ టెర్మినల్‌ను నిర్మిస్తున్నట్లు ప్రకటించారు. విశ్వనగరంలో మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

హైదరాబాద్ నగరంలో లక్ష ఇళ్లు కట్టించి ప్రజలకు కేటాయిస్తామని, ఏ ప్రాంతం వారికి అక్కడే ఇల్లు కట్టించి ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కబ్జా చేసిన ప్రభుత్వ భూములు గుర్తించి స్వాధీనం చేసుకుంటున్నట్లు తెలిపారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి ఇప్పటి వరకు రూ.10 వేల కోట్లు చెల్లించామన్న ఆయన మహిళా సంఘాలకు వెయ్యి బస్సులు కొనిచ్చినట్లు తెలిపారు. నష్టాల్లో ఉన్న ఆర్టీసీ మహాలక్ష్మి పథకం వల్లే లాభాల్లోకి వచ్చిందన్నారు.

# మృగశిరకార్తె చేపలకు భారీ డిమాండ్

రోహిణి కార్తె ఎండలకు అల్లాడిపోయిన జనం మృగశిర కార్తె రాకతో ఊపిరి పీల్చుకుంటున్నారు. మృగశిర కార్తె అంటేనే చేపల కార్తె అనేది నానుడి. ప్రతి ఏటా మృగశిర కార్తె తొలిరోజున ప్రజలంతా చేపలు తినటం అనాదిగా వస్తున్న ఆనవాయితీ. ఈ సందర్భంగా చేపలకు భారీగా డిమాండ్? పెరిగింది. చేపల ధరలు ఆకాశాన్నంటాయి. నల్గొండ, మిర్యాలగూడలోని మార్కెట్లలో చేపల రేట్లు ఒక్కసారిగా పెరిగి ఆకాశానంటుతున్నాయి. సాధారణ రోజుల కంటే ఈరోజు వాటి ధరలు 200 శాతం అధికమయ్యాయి. ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరూ చేపలు కొనుగోలు చేయటానికి సిద్ధమయ్యారు. దీంతో రాష్ట్రంలోని పలు మార్కెట్లలో రద్దీ ఏర్పడింది. ధరలు పెరిగినప్పటికీ వాటిని లెక్కచేయకుండా ప్రజలు చేపలను జోరుగా కొనుగోలు చేస్తున్నారు.

**చేపల విక్రయాలతో సందడి వాతావరణం**

పెద్దపల్లి జిల్లా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో పెద్ద ఎత్తున చేపల విక్రయాలు కొనసాగాయి. మృగశిర కార్తె రోజు చేపలు తినడం వల్ల ఆరోగ్యంగా ఉంటామనే ఉద్దేశంతో ప్రజలు పెద్ద ఎత్తున చేపలను కొనుగోలు చేశారు. పరిసర గ్రామాల చెరువుల నుంచి తీసుకువచ్చిన విభిన్న రకాల చేపలను వ్యాపారులు కోల్ బెల్ట్?లో విక్రయించగా, సాధారణ రోజుల కంటే అధిక రేట్లు ఉన్నప్పటికీ కొనుగోలు చేయక తప్పడం లేదని కొనుగోలుదారులు చెప్పారు. రామగుండం, గోదావరిఖని, 8వ కాలనీలో ఎక్కడ చూసినా చేపల విక్రయాలతో సందడి వాతావరణం నెలకొంది.

**చెరువుల వద్దే చేపల అమ్మకం**

వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో మార్కెట్లు, రైతు బజార్లలో చేపలు కొనుగోలు చేసేందుకు ప్రజలు క్యూ కట్టారు. మృగశిర కార్తెను దృష్టిలో పెట్టుకుని వ్యాపారులు పెద్ద ఎత్తున చేపలు తెప్పించి అమ్మారు. మార్కెట్లో మామూలు రోజుల్లో రొయ్యలు, బంగారు తీగలు కిలో రూ.160 విక్రయించే వ్యాపారులు నేడు రూ.200లకు విక్రయించారు. అదే నల్ల చేప అయితే రూ.400 చొప్పున అమ్మారు. చెరువు దగ్గర కిలోకు రూ.160కి చేపలు లభ్యమవుతుండటంతో జనం చెరువుల వద్దకే పెద్ద ఎత్తున వెళ్లి కొనుగోలు చేశారు.

"మా తాతల కాలం నుంచే మృగశిర కార్తెకి చేపలు తినేవారు. అప్పటి నుంచి వచ్చిన ఆనవాయితీనే ఇప్పటివరకు కొనసాగుతుంది. అందుకే ఈరోజు జనం చేపలను కొనుగోలు చేస్తున్నారు. ఆరోగ్యంగా కూడా మంచే జరుగుతుందని నమ్మకం" – పైడయ్య, స్థానికుడు

**ఉత్సాహంగా చేపల వేట**

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం గోపాలపురంలో మృగశిర కార్తె సందడి తెల్లవారుజామున నుంచే కనిపించింది. గ్రామంలోని 'తుర్సవారి చెరువు'లో స్థానికులు, జాలర్లు తెగ ఉత్సాహంగా చేపల వేట సాగించారు. చెరువుల నుంచి అప్పుడే పట్టిన తాజా చేపలను కొనుగోలు చేయడానికి జనం ఎగబడ్డారు. మరోవైపు కొత్తగూడ మండల కేంద్రంలో చేపల మార్కెట్లు జనంతో కిటకిటలాడాయి.

మృగశిర కార్తె రోజు చేపలు తింటే ఆరోగ్యానికి మంచిదని, కిలోల కొద్దీ చేపలను కొనుగోలు చేసేందుకు ప్రజలు పోటీ పడ్డారు. అలాగే ప్రసిద్ధ 'పాఖాల చెరువు' నుంచి భారీ సైజు చేపలను మార్కెట్‌కు తీసుకురావడంతో జనం వాటిని కొనేందుకు అమితాసక్తి చూపారు. ధర ఎంతైనా సరే మృగశిర వేళ ముక్క లేనిదే ముద్ద దిగదంటూ ప్రతి ఇల్లూ చేపల పులుసు, ఫ్రైలతో పాటు వివిధ రకాల ఘుమఘుమలతో పండుగ వాతావరణాన్ని తలపించింది.

**పెద్దల విశ్వాసం ఇదే**

సూర్యుడు మృగశిర నక్షత్రంలోకి ప్రవేశించే కాలాన్ని మృగశిర కార్తె అంటారు. ఎండాకాలం ముగిసిన తర్వాత తొలకరి జల్లులు, వర్షాలు మొదలయ్యే సమయం ఇది. ఈ కారణంగా వాతావరణంలో మార్పులు సంభవించడంతో, శరీరంలో కూడా అనేక మార్పులు సంభవిస్తాయి. రోగ నిరోధక శక్తి మందగిస్తుంది. సీజనల్ వ్యాధులు కూడా వస్తుంటాయి. ముఖ్యంగా ఆస్తమా వంటి శ్వాసకోశ వ్యాధులు తలెత్తే అవకాశం ఉంది. అందుకే మృగశిర కార్తె రోజున ఈ సమస్యల నుంచి ఉపశమనం పొందేందుకు చేపలను విరివిగా తినాలని పెద్దలు చెబుతుంటారు. దీనివల్ల శరీరంలో ఉష్ణోగ్రత ప్రేరేపించి, వర్షాకాలంలో వచ్చే వ్యాధులను అడ్డుకుంటుందని పెద్దల విశ్వాసం.

## 'జూన్' మాసం - వెరీ కాస్ట్‌లీ?!

-మొదటిపేజీ తరువాయి

రోజువారీ కూలీల వేతనాలు ప్రతి సంవత్సరం పెరిగే పరిస్థితి ఉండదు. అయితే పిల్లల చదువులకు వచ్చేసరికి ప్రతి ఏటా స్కూల్? ఫీజులకు, పుస్తకాలకు వెచ్చించే సొమ్ము పెరుగుతుంది. కేవలం నర్సరీ చదువుకు పాఠశాల పరిస్థితిని అనుసరించి రూ.15 వేల నుంచి రూ.20 వేల వరకు ఖర్చు చేయాల్సి వస్తోంది. అంటే మన చదువులు ఎంత ఖరీదుగా ఉన్నాయనే విషయం ఇట్టే అర్థం చేసుకోవచ్చు. కేవలం పుస్తకాలు కొనుగోలు చేసేందుకే రూ.3 నుంచి రూ.8 వేల వరకు పాఠశాల యాజమాన్యాలు వసూలు చేస్తున్నాయి.

(ఈ ఖర్చుల నుంచి బయటపడాలంటే పుస్తకాలు, విద్యా సామగ్రి, యూనిఫాం, రుచికరమైన మధ్యాహ్న భోజనం, ఉపకార వేతనాలు అందించే ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లల్ని చేర్పించడం శ్రేయస్కరమని నిపుణులు చెబుతున్నారు.)

పెరిగిన సాగు ఖర్చులు

ఒక సంవత్సరం అతివృష్టి, మరో ఏట అనావృష్టి పరిస్థితులతో పంట నష్టాలు జరుగుతున్నాయి. మరోవైపు పంటలు పండించేందుకు రైతలకు ఏటా పెట్టుబడుల భారం పెరుగుతోంది. దీనిలో భాగంగా ఒకటికి రెండుసార్లు పంటల సాగుకు తోడు రసాయన ఎరువుల వినియోగంతో పంట పండించేందుకు ఖర్చులు తడిసి మోపెడవుతున్నాయి. మరోవైపు చీడపీడలు, రకరకాల పురుగుల బెడద నుంచి పంటలను కాపాడుకునేందుకు మందులకు అదనపు ఖర్చులు చేయాల్సి వస్తోంది.

ఈ విధానాలను అమలు చేస్తే ఖర్చులు ఆదా

బ్యాంకుల నుంచి పంటకు అవసరమయ్యే పూర్తి పెట్టుబడి అందక అన్నదాతలు అవస్థలు పడుతున్నారు. ఈ సంవత్సరం బంగారంపై తనఖా రుణాలను రూ. 2.50 లక్షలకే పరిమితం చేయడం కూడా రైతులను మరింత కష్టాల్లోకి నెట్టేలా ఉంది. రాష్ట్రంలో లక్షల మంది రైతులపై ఏటా పెట్టుబడుల భారం పెరుగుతోంది. అన్నదాతలు ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పంట మార్పిడి విధానంపై శ్రద్ధ చూపాలి. తక్కువ ఖర్చులు ఉన్న పంటల వైపు మొగ్గుచూపడమే ఉత్తమమని నిపుణులు అంటున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులకు ఏటా జూన్‌లో బదిలీలు ఉంటాయి. ఎప్పటిలాగానే ఈ ఏడాది కూడా వివిధ శాఖల్లో పదోన్నతులు, బదిలీలు చేశారు. మరికొందరికి సాధారణ బదిలీలున్నాయి. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో విధులు నిర్వహిస్తున్న అనేక మంది వివిధ ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. దీంతో ఇంట్లో సామగ్రి తరలింపునకు ప్యాకింగ్, రవాణా, ఇతర ఖర్చులు తడిసి మోపెడవుతున్నాయి. ఇలా బదిలీపై వెళ్లేవారు కొత్త చోటుకు ముందుగానే వెళ్లి అక్కడి ప్రదేశాన్ని సందర్శించాలి. మనకు అనువైన బడ్జెట్‌లో మంచి సదుపాయాలతో ఉన్న ఇళ్లను చూసుకోవడం ఉత్తమం. ఇద్దరు, ముగ్గురు ఉద్యోగులు కలిసి సామగ్రి రవాణా చేసుకుంటే ఖర్చులు తగ్గుతాయి.

## నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో చేప ప్రసాదం పంపిణీ షురూ


ఏటా మృగశిర కార్తె సందర్భంగా నిర్వహించే చేప ప్రసాదం పంపిణీ కార్యక్రమం హైదరాబాద్?లోని నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో ప్రారంభమైంది. బత్తిని సోదరులు అందించే చేప ప్రసాదాన్ని తీసుకుంటే ఉబ్బసం, అస్తమాతో ఇతర రోగాలు నయమవుతాయని ప్రజలు విశ్వసిస్తారు. చేప ప్రసాదం కోసం తెలుగు రాష్ట్రాలతో పాటు దేశం నలుమూలల నుంచి తరలివచ్చారు. నిర్వాహకులు ప్రసాదం పంపిణీ కోసం పలు స్టాళ్లను ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తున్నారు. పూజాకార్యక్రమం అనంతరం బత్తిని కుటుంబ సభ్యులు చేప ప్రసాదం పంపిణీని ప్రారంభించారు. గతంలో జరిగిన పొరపాట్లను దృష్టిలో ఉంచుకుని ఈసారి 35 కౌంటర్లను ఏర్పాటు చేశారు. వర్షం వచ్చినట్లయితే సమస్యలు రాకుండా షెడ్లలో చేప ప్రసాదం పంపిణీ చేపట్టనున్నారు.

## సంపాదకీయం

# డిజిటల్‌తో పాటు క్యాష్ ట్రాన్సక్షన్స్

పెద్ద నోట్ల రద్దు తర్వాత దేశవ్యాప్తంగా డిజిటల్ చెల్లింపులు పెరిగిపోయాయి. అయితే చాలామంది ఆర్థికవేత్తలు డిజిటల్ చెల్లింపుల వల్ల నగదు లావాదేవీలు చాలా వరకు తగ్గిపోయాయని.. మామూలు టీ షాప్ నుంచి కార్పొరేట్ హోటల్ వరకు అన్నింట్లోనూ డిజిటల్ విధానంలో చెల్లింపులు జరుగుతున్నాయని చెబుతున్నారు. కానీ డిజిటల్ యుగంలో కూడా పాత పరిస్థితే ఉంది. చదువుతుంటే ఆశ్చర్యంగా ఉన్నప్పటికీ.. క్షేత్రస్థాయిలో పరిస్థితి ఇదే విధంగా ఉంది.ఇప్పటి కాలంలో డిజిటల్ చెల్లింపులు పెరిగిపోయాయి. అలాగని నగదు చెల్లింపులు తగ్గుముఖం పట్టలేదు. దేశంలో చలామణి అవుతున్న నగదు లెక్కలు ఇదే విషయాన్ని తేడా తెలియచేస్తున్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గణాంకాల ప్రకారం 10 సంవత్సరాల కాలంలో ఇది మూడు రెట్లు పెరిగింది. 2017 ఆర్థిక సంవత్సరంలో దేశవ్యాప్తంగా నగదు చలామణి 13 లక్షల కోట్లు ఉండేది.. 2026 ఆర్థిక సంవత్సరానికి అదేకంగా 41 లక్షల కోట్లకు పెరిగింది. ఇదే సమయంలో ఏటీఎం నెట్వర్క్ మాత్రం దారుణంగా పడిపోయింది. 2023లో 2.19 లక్షలకు పైగా ఏటీఎం యంత్రాలు ఉండగా.. ప్రస్తుతం వాటి సంఖ్య 2.09 లక్షలకు పడిపోయింది. నగదు ఉపసంహరణలు కూడా 32.6 లక్షల కోట్ల నుంచి 28.6 లక్షల కోట్లకు పడిపోయాయి.ఏటీఎంల సంఖ్య పడిపోవడంతో నగదును ఉపసంహరించుకోవడానికి చాలామంది ఇబ్బంది పడుతున్నారు. బ్యాంకుల నుంచి ఏటీఎంలోకి వచ్చే నగదు పడిపోయిందని తెలుస్తోంది.. మార్చి, ఏప్రిల్ నెలల్లో.. మన దేశ వ్యాప్తంగా ఏటీఎంలో స్టోర్ చేసేందుకు 94 వేల కోట్లు అవసరమవుతాయని అంచనా వేశారు. మార్చి నెలలో 61 వేల కోట్లు.. ఏప్రిల్ నెలలో 54 వేల కోట్లు మాత్రమే సమకూర్చారు. ఇక కేంద్రీకృత బ్యాంకు నివేదిక ప్రకారం గడిచిన నెల 22 నాటికి దేశంలో మొత్తం 42.54 లక్షల కోట్ల నగదు చలామణిలో ఉందని తెలుస్తోంది. ఇక ఏటీఎం లావాదేవీలు గత ఏడాదితో పోల్చి చూస్తే 10.4% తగ్గింది.ప్రజలు డిజిటల్ చెల్లింపుల వైపు ఆసక్తి చూపిస్తున్నప్పటికీ.. క్షేత్రస్థాయిలో పరిస్థితి మాత్రం విచిత్రంగా ఉంది. డిజిటల్ తో పాటు నగదు లావాదేవీలు కూడా ప్రజలు నిర్వహిస్తున్నారు. అందువల్ల క్యాష్ స్పెక్యులేషన్ కూడా విపరీతంగా ఉంది. అయితే వచ్చే రోజుల్లో ఇది తగ్గే అవకాశం ఉంటుందా.. పెరుగుతుందా.. అనే విషయాలను ఇప్పుడే చెప్పలేమని ఆర్థిక నిపుణులు అంటున్నారు.రతదేశంలో ప్రస్తుతం నగదు వ్యవహారాలకంటే డిజిటల్ చెల్లింపులే ఎక్కువగా మారాయి. కిరాణం షాపు నుంచి పెద్ద పెద్ద చెల్లింపులు ఆన్ లైన్ లోనే జరుగుతున్నాయి. అయితే డిజిటల్ చెల్లింపులు విపరీతంగా పెరుగుతున్నప్పటికీ, నగదు వినియోగం మాత్రం తగ్గడం లేదని కొన్ని నివేదికలను బట్టి తెలుస్తోంది. భారతీయ రిజర్వ్ బ్యాంక్ గణాంకాల ప్రకారం.. గత పదేళ్లలో చలామణిలో ఉన్న నగదు విలువ దాదాపు మూడు రెట్లు పెరిగింది. దీంతో దేశ ఆర్థిక వ్యవస్థలో నగదుకు ఎంత ప్రాధాన్యం ఉందో తెలుస్తోంది. ఆర్ బీఐ లెక్కల ప్రకారం 2017 ఆర్థిక సంవత్సరంలో దేశంలో చలామణిలో ఉన్న నగదు విలువ సుమారు రూ. 13 లక్షల కోట్లు. అయితే 2026 ఆర్థిక సంవత్సరం నాటికి ఇది రూ. 41 లక్షల కోట్లకు చేరింది. యూపీఐ, మొబైల్ వాలెట్లు, ఇంటర్నెట్ బ్యాంకింగ్ వంటి డిజిటల్ చెల్లింపు పద్ధతులు విస్తృతంగా అందుబాటులోకి వచ్చినప్పటికీ నగదు అవసరం తగ్గకపోవడం విశేషం.ఒకవైపు నగదు చలామణి పెరుగుతుండగా.. మరోవైపు ఎటీఎం నెట్‌వర్క్ క్రమంగా తగ్గుతోంది. 2023లో దేశవ్యాప్తంగా 2.19 లక్షలకు పైగా ఎటీఎంలు ఉండగా, ప్రస్తుతం వాటి సంఖ్య సుమారు 2.09 లక్షలకు పడిపోయింది. బ్యాంకులు నిర్వహణ ఖర్చులు తగ్గించడం, డిజిటల్ లావాదేవీలపై ఎక్కువ దృష్టి పెట్టడం వంటి కారణాలు దీనికి ప్రధానంగా చెప్పబడుతున్నాయి. ఇదే సమయంలో ఎటీఎంల ద్వారా నగదు ఉపసంహరణలు కూడా క్రమంగా తగ్గుతున్నాయి. 2023లో ఎటీఎంల నుంచి సుమారు ?32.6 లక్షల కోట్ల నగదు ఉపసంహరించగా, ప్రస్తుతం అది ?28.6 లక్షల కోట్లకు తగ్గింది. అంటే ప్రజలు నగదును పూర్తిగా వదిలేయకపోయినా, అవసరమైనప్పుడు మాత్రమే తీసుకుంటూ రోజువారీ లావాదేవీలకు డిజిటల్ పద్ధతులను ఎక్కువగా వినియోగిస్తున్నారని అర్థమవుతోంది.యూపీఐ విప్లవం భారత ఆర్థిక వ్యవస్థలో పెద్ద మార్పును తీసుకొచ్చింది. చిన్న టీ దుకాణం నుంచి పెద్ద వ్యాపార సంస్థల వరకు క్యూ ఆర్ కోడ్ చెల్లింపులు సాధారణమయ్యాయి. దీంతో చిన్న మొత్తాల కోసం లకు వెళ్లాల్సిన అవసరం తగ్గిపోయింది. ఫలితంగా ఎటీఎలల వినియోగం తగ్గినా, అత్యవసర పరిస్థితులు, గ్రామీణ ప్రాంతాలు, చిన్న వ్యాపార లావాదేవీల కోసం నగదు డిమాండ్ మాత్రం కొనసాగుతోంది.

# కృత్రిమ మాయలో మనిషి



‘కృత్రిమ మేధ’గా మనం చెప్పుకునే ‘ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్’ (ఏఐ) ‘కపటి’ అనే అర్థంలో నిజంగానే కృత్రిమంగా మారి ప్రపంచాన్ని భయపెడుతోంది. తెలుగులో ‘నకిలీ తెలివి’ లాంటి మాటల్ని వెతుక్కునే లోపలే అది నకిలీ విన్యాసాలలో చిత్రవిచిత్రమైన లోతులు చూస్తోంది. ఒక చేత్తో సానుకూలపు పూల బాణాలనూ, ఇంకోచేత్తో ప్రతికూలపు వాడిబాణాలనూ ప్రయోగిస్తూ జనాన్ని ఏకకాలంలో మోహపారవశ్యంలోనూ, భయవిభ్రమాల్లోనూ ముంచెత్తుతోంది. అనుకూల ఫలితాలపై ఆశపడుతూనే, ప్రతికూల ప్రభావాలనుంచి తప్పించుకునే మార్గాల వేటలో ప్రపంచం తలమునకలవుతోంది. భారత్, చైనా, రష్యా సహా పది దేశాలు సభ్యులుగా ఉన్న ‘బ్రిక్స్’ కూటమి కృత్రిమ మేధో వినియోగంలో, అభివృద్ధిలో, దానితో ముడిపడిన నైతిక సమస్యల నివారణలో, మేధో హక్కులూ, డేటా పరిరక్షణలో కలసి పనిచేసే దిశగా అడుగులు వేస్తోంది. తాజాగా, సాంస్కృతిక రంగంలో కృత్రిమ మేధో దుర్వినియోగాన్ని అరికట్టే లక్ష్యంతో వర్కింగ్ గ్రూప్ సమావేశాలు జరుపుతోంది; ఒక సమావేశానికి ప్రపంచ పురాతన నగరాలలో ఒకటైన వారణాసి వేదిక కాబోతోంది. కృత్రిమ మేధ ఏం చేస్తోందంటే, ఒక సాంకేతిక మహాద్భుతంగా మాయామేయ మాంత్రిక జగత్తును సృష్టిస్తూ పురాణ, ఇతిహాస, జానపద కథల కాలంలోకి తీసుకెడుతోంది. రామాయణంలో భర్త శాపానికి గురై అహల్య శిలగా మారిపోవడం, రాముని పాదాలు తాకగానే పూర్వరూపం తెచ్చుకోవడం గురించి చదివాం; ‘జగదేకవీరుని కథ’ సినిమాలో జలక్రీడలాడుతున్న దేవకన్యలను చూసిన పాపానికి వారి శాపానికి ఎరై కథానాయకుడు శిలగా మారిపోవడం, ఒక వృద్ధ మహిళ అతనికి శాపవిముక్తి కలిగించడం చూశాం. త్రిశంకుని స్వర్గానికి పంపించే ప్రయత్నంలో అతణ్ణి మధ్యలోనే స్తంభింపజేసి ‘త్రిశంకు స్వర్గా’న్ని సృష్టించిన విశ్వామిత్రుని పునఃసృష్టి పాటవాన్ని కథల్లో దర్శించాం. రామాయణంలో ఇంద్రజిత్తు చేసే మబ్బుచాటు మాయావి యుద్ధాన్నీ, మహాభారతంలో సైంధవుని వధ సందర్భంలో కృష్ణుడు చక్రం అడ్డేసి కృత్రిమ సూర్యాస్తమయాన్ని సృష్టించడాన్నీ తిలకించాం. తన అర్ధాంగి పార్వతి అభ్యంగన స్నానానికి వెడుతూ నలుగుపిండి నుంచి సృష్టించి కాపలాపెట్టిన బాలుడు తనను అడ్డగించినందుకు శివుడు ఆగ్రహించి అతని శిరస్సును ఖండించడం; నిజం తెలిసి అతనికి ఏనుగు తలను అతికించి, బతికించడం గురించి విన్నాం. తలలు తీసి తలలు పెట్టడంతో సహా కృత్రిమ మేధ ఇలాంటి చిత్రవిచిత్ర సన్నివేశాలను అవలీలగా సృష్టించగలుగుతోంది. అవి కపటత్వపు అంచులు తాకుతూ ప్రసిద్ధ వ్యక్తుల శీలహననానికి పాల్పడుతూ వివాదాస్పదమవుతున్నాయి; నిజమో, అబద్ధమో తెలియని త్రిశంకు స్థితికి జనాన్ని నెడుతున్నాయి. రాజకీయ నాయకులు, సినీనటులతో సహా ప్రముఖుల రూపాలనూ, గొంతులనూ వాడుకుంటూ అభ్యంతరకర సన్నివేశాలను సృష్టించడం, వారు న్యాయస్థానాలను ఆశ్రయించడం చూస్తున్నాం. పూర్తి సాంకేతిక నైపుణ్యాలూ, సాంకేతికతను బాధ్యతాయుతంగా వాడుకోవాలనే స్పృహ లేనివారికి కూడా కృత్రిమ మేధ అందుబాటులోకి రావడం వల్ల తలెత్తే ఇలాంటి వైపరీత్యాలతో కూడా పురాణ, ఇతిహాస కథలతో పోలిక కుదరడం మరో వైచిత్రి. ఉదాహరణకు, మహాభారతంలోని అశ్వత్థామతో ముడిపడిన ఒక ఉదంతాన్నే చూస్తే, కురుక్షేత్ర యుద్ధాంతంలో అతను ఉపపాండవులను వధించి పారిపోయినప్పుడు అతణ్ణి పట్టుకోవడానికి భీముడు బయలుదేరి వెడతాడు; అశ్వత్థామ క్రూరుడనీ, చపలచిత్తుడనీ; అతని దగ్గర ‘బ్రహ్మశిరోనామక’మనే దివ్యాస్త్రం ఉందనీ, దాని ప్రయోగమే తప్ప ఉపసంహారం అతనికి తెలియదనీ కృష్ణుడు అర్జునుడితో చెప్పి భీముని కాపాడుకోవడానికి తక్షణమే వెళ్ళాలంటాడు; ఊహించినట్టే అశ్వత్థామ దానిని ప్రయోగించడం, ప్రయోగోపసంహారాలు రెండూ తెలిసిన అర్జునుడు అదే అస్త్రంతో దానిని శాంతింపచేయబోవడం చూస్తాం. మనిషి–– తన మేధ సృష్టించిన కృత్రిమ మేధముందు తనే చిత్తవుతున్నాడు. మాంత్రికతనుంచి వాస్తవికతవైపు వెడుతున్న భ్రమలో ఉన్న మనిషిని కృత్రిమ మేధ తిరిగి మాంత్రికతవైపు మళ్ళిస్తూ పైచేయిని చాటుకుంటోంది. తను సృష్టించిన సాంకేతికత చేతిలో తనే ఓడి దిక్కులు చూసే పరిస్థితిని తెచ్చుకోవడం మనిషిని తొలినుంచి వెంటాడుతున్న శాపం.

# ఎన్నికల స్వరూపాన్ని ఎత్తిచూపిన ఏడుకోలల బాయి

ప్రజాస్వామ్యం అనే పదం వినగానే మనసులో ఒక పవిత్రమైన భావన కలుగుతుంది. ప్రజల చేతుల్లో దేశ భవిష్యత్తు ఉండే వ్యవస్థ అది. కానీ కాలం మారినకొద్దీ ఎన్నికల స్వరూపం కూడా మారిపోయింది. ఒకప్పుడు ప్రజాసేవ కోసం రాజకీయాల్లోకి వచ్చిన నాయకుల స్థానంలో..ఇప్పుడు అధికారమే లక్ష్యంగా చూసే నేతలు పెరిగిపోయారు. ఎన్నికలు వస్తే చాలు హామీల హోరు, డబ్బు ప్రవాహం, కులమతాల లెక్కలు, ప్రలోభాల రాజకీయాలు మొదలవుతున్నాయి. ప్రజల సమస్యల కంటే గెలుపే ముఖ్యమైపోయిన ఈ పరిస్థితిని చూసిన ప్రతిస్పందనగానే డా.ఏనుగు నరసింహారెడ్డి రచించిన ‘ఏడుకోలల బాయి’ అనే శతకం రూపుదిద్దుకున్నది. ఈ కృతి కేవలం పద్యాల సమాహారం కాదు. మన సమకాలీన రాజకీయాలపై ఆయన గుండె నుంచి వచ్చిన గట్టి ప్రశ్న. ఎన్నికల వ్యవస్థలో జరుగుతున్న వక్రీకరణలు, ఓటర్ల అమాయకత్వం, నాయకుల అవకాశవాదాన్ని పదునైన వ్యంగ్యంతో, తెలంగాణ మట్టివాసనతో కూడిన భాషలో కవి ఆవిష్కరించారు. ఈ శతకంలోని ప్రధాన ఆకర్షణ భాష. సంప్రదాయ పద్యాల్లో కనిపించే భారమైన సంస్కృత ప్రభావం కంటే..ఇందులో ప్రజల నోట వినిపించే మాటలే ఎక్కువ. తెలంగాణ పలుకుబడులు, ఉర్దూ–హిందీ–ఆంగ్ల పదాల మేళవింపు ఈ పద్యాలకు సహజత్వాన్ని తీసుకొచ్చాయి. చదువుతుంటే మన ఊరి చౌరస్తాలో కూర్చొని ఎవరో తమ మనసులోని బాధ చెప్తున్నట్టుగా అనిపిస్తుంది.

కవి చూపించిన రాజకీయ వాస్తవాలు మన రోజువారీ జీవితానికి దగ్గరగా ఉంటాయి. పార్టీలు మారే నాయకులు, టికెట్ల కోసం విలువలు వదిలేసే వ్యక్తులు, ప్రజలను కులమతాల పేరిట విడగొట్టే కుట్రలు, ఎన్నికల సమయంలో మాత్రమే కనిపించే సేవాభావం ఇవన్నీ ఈ కృతిలో అద్దంలా ప్రతిబింబిస్తాయి. అధికారంలోకి రావటానికి ఎలాం టి మార్గమైనాసరే అనుకునే రాజకీయ ధోరణిపై తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేశారు రచయిత. ఈ శతకం ఓటరుని కూడా ప్రశ్నిస్తుంది. క్షణిక ప్రయోజనాల కోసం ఓటు అమ్ముకోవటం ఎంత ప్రమాదకరమో గుర్తుచేస్తుంది. ఒక ఓటు వెనుక సమాజ భవిష్యత్తు దాగి ఉన్నదని పదేపదే హెచ్చరిస్తుంది. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టేది నాయకులు కాదు, చైతన్యవంతమైన ఓటరులేనని ఈ కృతి బలంగా చెప్తుంది. సాహిత్యపరంగా కూడా ‘ఏడుకోలల బాయి’ ప్రత్యేకతను సంపాదించింది. సీసపద్య సంప్రదాయానికి ఆధునిక భావజాలాన్ని జోడిస్తూ ఏనుగు నరసింహారెడ్డి కొత్త ప్రయోగాలు చేశారు. ముఖ్యంగా నాలుగు పాదాల మకుటంతో సాగించిన నిర్మాణం వినూత్నంగా నిలిచింది. వ్యంగ్యం, సామాజిక చైతన్యం, ప్రజా భాష ఈ మూడు కలిసినప్పుడు పద్యం ఎంత శక్తివంతమవుతుందో ఈ శతకం నిరూపిస్తుంది. ఇది కేవలం రాజకీయాలపై విమర్శ మాత్రమే కాదు..మంచి వ్యవస్థ కోసం చేసిన ఆత్మీయ పిలుపు కూడా. ఎన్నికలు మారాలి, నాయకత్వం మారాలి, ముఖ్యంగా ప్రజల ఆలోచనా విధానం మారాలనే ఆకాంక్ష ఈ రచన అంతటా కనిపిస్తుంది. సమాజాన్ని గమనించే కండ్లున్న ప్రతి పాఠకుడిని ఆలోచింపజేసే శక్తి ‘ఏడుకోలల బాయి’కి ఉన్నది. ప్రజాస్వామ్యం మీద ప్రేమ ఉన్నవారెవరైనా తప్పక చదవాల్సిన సమకాలీన శతకమిది.

# లద్దాక్‌కు పోటెత్తున్న టూరిస్టులు

వేసవిలో టూరిస్టు ప్రాంతాలు పర్యాటకులతో కళకళలాడుతున్నాయి. అయితే మన దేశంలో అందమైన కశ్మీర్‌లోని పహల్గాంలో గతేడాది జరిగిన ఘటనలో పర్యాటకులు కాస్త తగ్గారు. కానీ కేంద్రం, ఆర్మీ తీసుకున్న రక్షణ చర్యలతో ఈ వేసవిలో లద్దాక్‌కు పర్యాటకులు పోటెత్తుతున్నారు. ఈ మే నెలలో మొత్తం 72,834 మంది పర్యాటకులు లద్దాక్‌ను సందర్శించారు. గత ఏడాది మే నెలలో 32,927 మంది మాత్రమే వచ్చిన విషయాన్ని పోలిస్తే ఇది 121.2% అద్భుత పెరుగుదల. లద్దాక్ టూరిజం చరిత్రలో ఇది ఒక నిజమైన మైలురాయి. జనవరి నుంచి మే వరకు మొత్తం 1,17,546 మంది సందర్శకులు వచ్చారు. గతేఏడాది అదే కాలంతో పోలిస్తే 43.65% వృద్ధి. ఇందులో దేశీయ పర్యాటకుల సంఖ్య 1,10,585 (45.9% పెరుగుదల), విదేశీయులు 6,961 (15.5% పెరుగుదల). లద్దాక్ ఆర్థిక వ్యవస్థలో టూరిజం ఎంత కీలక పాత్ర పోషిస్తోందో స్పష్టంగా చెప్పే సంకేతాలు.లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనా ఈ వృద్ధిని సమర్థించడమే కాకుండా, టూరిజం రంగానికి స్థానికులకు ఉపాధి కల్పించే ముఖ్యమైన ఇంజిన్‌గా అభివర్ణించారు. ఆయన నాయకత్వంలో గత కొన్ని నెలల్లో తీసుకున్న కీలక నిర్ణయాలు ఈ పెరుగుదలకు దోహదపడ్డాయి. హోటల్స్, హోమ్‌స్టేలు, టూర్ ఆపరేటర్ల కోసం ఏకీకృత, సరళీకృత రిజిస్ట్రేషన్ విధానం, టూరిజం



యూనిట్లకు “ఇండస్ట్రీ” స్టేటస్ ఇవ్వడం కాంప్లయన్స్ భారం తగ్గించి ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను ప్రోత్సహించాయిఈ సంస్కరణలు స్థానిక యువతకు మరిన్ని అవకాశాలు కల్పించాయి. హోమ్‌స్టేలు, ట్రాన్స్‌పోర్ట్, హ్యాండిక్రాఫ్ట్, ఫుడ్ అండ్ బెవరేజెస్ రంగాల్లో ఉపాధి పెరిగింది. మెరుగైన రోడ్డు కనెక్టివిటీ, ఎక్కువ విమాన సర్వీసులు, సోషల్ మీడియా ద్వారా లద్దాక్ సౌందర్యం వైరల్ కావడం, పోస్ట్?పాండమిక్ ట్రావెల్ బూమ్ ఈ సీజన్‌ను రికార్డు స్థాయికి తీసుకెళ్లాయి. ప్రత్యేకించి మే నెలలో రోడ్లు తెరవడం, అనుకూల వాతావరణం, పర్వతాలు, సరస్సులు, మఠాలు, అడ్వెంచర్ యాత్రలు కలిపి ఒక అద్భుతమైన అనుభవాన్ని అందిస్తున్నాయి. ఈ అపూర్వ వృద్ధి ఎంతో సంతోషాన్ని కలిగిస్తున్నప్పటికీ, లద్దాక్ పర్యావరణ సున్నితత్వాన్ని మరచిపోకూడదు. ఇప్పటికే పాపులర్ స్పాట్లైన పాంగాంగ్ లేక్, నుబ్రా వ్యాలీ, లే?మనాలి హైవేల్లో క్రౌడింగ్, వాస్టే మేనేజ్‌మెంట్, నీటి కొరత, వాహనాల నుంచి వచ్చే కాలుష్యం వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. లద్దాక్ ఒక ఫ్రాజైల్ ఎకోసిస్టమ్. ఇక్కడ టూరిజం వృద్ధి చెందాలంటే అది సస్టైనబుల్, రెస్పాన్సిబుల్ టూరిజంగా మాత్రమే ఉండాలి. ప్రభుత్వం, స్థానికులు, టూరిజం స్టేక్‌హోల్డర్లు కలిసి పనిచేసి, క్యాపాసిటీ బిల్డింగ్, ఆఫ్?సీజన్ టూరిజం ప్రోత్సాహం, ఎకో?టూరిజం, వేస్ట్ మేనేజ్‌మెంట్, కార్బన్ ఫుట్‌ప్రింట్ తగ్గించడం వంటి వ్యూహాలను అమలు చేయాలి.లద్దాక్ టూరిజం ప్రస్తుతం చూస్తున్న ఈ బూమ్ ఒక అపూర్వ అవకాశం. సరైన ప్రణాళిక, స్థానికుల పాల్గొన్నత, పర్యావరణ సంరక్షణతో కూడిన విధానాలతో ఈ వృద్ధిని మరింత స్థిరంగా, అర్థవంతంగా మార్చుకోవాలి. లద్దాక్ కేవలం ఒక టూరిస్ట్ డెస్టినేషన్ కాదు.. ఇది ఒక ప్రత్యేకమైన జీవన విధానం, సంస్కృతి, ప్రకృతి. దానిని కాపాడుకుంటూ అభివృద్ధి చేయడమే నిజమైన విజయం.

# బస్వాపూర్ వట్టిపల్లి గ్రామల్లో ప్రత్యేక గ్రామ సభ

**రైతులకు వ్యవసాయ శాఖ సూచనలపై అవగాహన**

**మండల వ్యవసాయ అధికారి యూ. వసంత రావు**

**అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా**



జగదేవపూర్ మండలంలోని బస్వాపూర్ వట్టిపల్లి గ్రామ పంచాయతీలలో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలు సర్పంచులు ఆలేటి కవిత లోలాకర్ రెడ్డి విద్యాధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి ఎంఎవో వసంతరావు పాల్గొని రైతులకు వ్యవసాయ శాఖ సూచనలు, ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై విస్తృత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి ఆరోగ్య పరిరక్షణకు సేంద్రియ ఎరువుల వినియోగాన్ని పెంచాలని సూచించారు. పశువుల ఎరువు, వర్మీ కంపోస్ట్, పచ్చిరొట్ట ఎరువులు, జీవన ఎరువులు వంటి సేంద్రియ ఎరువుల వాడకం వల్ల నేల సారం పెరగడంతో పాటు పంటల నాణ్యత మెరుగుపడుతుందని తెలిపారు. వచ్చే వానాకాలం సీజన్‌లో రైతులు సన్న వరి రకాల సాగును విస్తరించాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన ఆర్ యన్ ఆర్ -15048, ఆర్ యన్ ఆర్ -29325, హెచ్ యం టి సన్న, ఎం టి యూ -1224, కె ఎం యూ -1638 డబ్ల్యు జి యల్ -44, డబ్ల్యు జి యల్ -962, జె జిఎల్-24423, బి పి టి -5204 వంటి సన్న వరి రకాలను సాగు చేసి మార్కెట్లో అధిక గిరాకీ, మెరుగైన ధరలు పొందవచ్చని వివరించారు. సన్న వరి విక్రయించే రైతులకు కనీస మద్దతు ధరతో పాటు బోనస్ కూడా అందజేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా పంటల వైవిధ్యీకరణలో భాగంగా కంది, పెసర, మినుములు, అలసందలు వంటి పప్పుధాన్యాలు, జొన్న, సజ్జ, రాగి వంటి చిరుధాన్యాలు, నువ్వులు, వేరుశెనగ, సోయాబీన్, పొద్దుతిరుగుడు వంటి నూనెగింజల పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. దీర్ఘకాలిక ఆదాయం కోసం ఆయిల్‌పామ్ సాగు కూడా లాభదాయకమని వివరించారు.

యాసంగి పంట కోత అనంతరం వరి, మొక్కజొన్న పంట అవశేషాలను కాల్చివేయడం వల్ల నేల సారం తగ్గిపోవడం, ఉపయోగకర సూక్ష్మజీవులు నశించడం, గాలి కాలుష్యం పెరగడం, వాతావరణ మార్పులకు దోహదం కావడం వంటి తీవ్ర దుష్పరిణామాలు కలుగుతాయని తెలిపారు. రైతులు పంట అవశేషాలను కాల్చకుండా మల్చింగ్ లేదా భూమిలో కలియ దున్నడం వంటి పద్ధతుల ద్వారా భూమిలో కలపాలని సూచించారు. ఎల్‌నినో వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వాతావరణ ఆధారిత పంటల ప్రణాళికను అవలంబించాలని, తక్కువ నీటి అవసరం ఉన్న పంటల సాగుపై దృష్టి పెట్టాలని రైతులకు సూచించారు. అలాగే యూరియా, డీఏపీ ఎరువుల అధిక వినియోగాన్ని తగ్గించడం, నానో యూరియా వినియోగాన్ని ప్రోత్సహించడం, సమతుల్య ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఈ గ్రామసభలో సర్పంచ్ లు శ్రీమతి కవిత లోలాకర్ రెడ్డి, శ్రీ విద్యాధర్, మండల ప్రజా పరిషత్ డెవలప్మెంట్ అధికారి శ్రీ వేణుగోపాల్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శిలు, ప్రజాప్రతినిధులు,గ్రామ ప్రజలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ మేడం మాకు న్యాయం చేయండి

**పొలాలకు వెళ్లే బాటను అడ్డుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలి**

**అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలి**

**తిగుల్ రైతుల విజ్ఞప్తి**

**అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా**



జగదేవపూర్ వ్యవసాయ పొలాలకు వెళ్లే బాటను అడ్డుకుంటున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తిగుల్ రైతులు సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. తధానంతరం ఆర్డిఓ కార్యాలయంలో జగదేవపూర్ మండలం తహసిల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గ్రామంలో సుమారుగా 80 సంవత్సరాలకు పైగా ఉన్నటువంటి తోవ్వ బండ్ల బాట నుండి అన్ని కులాలు కురుమ మాల మాదిగ చాకలి రెడ్డి గల వారికి సుమారుగా 600 ఎకరాల భూమి ఉన్నదని తెలిపారు. వంద మంది రైతు కుటుంబాలు తమ వ్యవసాయ భూములకు అదే బాట నుండి వెళ్లి వ్యవసాయం చేసుకుంటున్నామని వివరించారు. అదే బాట నుండి మా కుటుంబాల వారు ఎవరైన మృతి చెందిన మా కుటుంబ సభ్యులను తీసుకవెళ్లి అంత్యక్రియలు కూడా చేస్తున్నామని తెలిపారు . ఫిబ్రవరి నెలలో బాటను ఉపాధి హామీ పథకం ద్వారా మట్టి రోడ్డు వేయాలని గ్రామ సభ ద్వారా తీర్మానం కూడా చేశారని తెలిపారు. ప్రస్తుతం బాట నా పేరు మీద పట్టా ఉంది అని తిగుల్ గ్రామానికి చెందిన ఎడ్ల జనార్దన్ రెడ్డి అనే వ్యక్తి బాటను దున్ని రైతులు వెళ్లకుండా అక్రమంగా దౌర్జన్యం చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ బాట నుండి వెళ్లే రైతులందరం కలిసి బాటను పునర్నిర్మాణం చేసుకొని వెళ్లడం జరుగుతుందని, ఆ వ్యక్తి 18 మంది రైతులపై జగదేవపూర్ పోలీస్ స్టేషన్లో అక్రమంగా కేసు పెట్టి రైతులను ఇబ్బందులు పెడుతున్నారని వాపోయారు. కలెక్టర్ స్పందించి అతనిపై చర్యలు తీసుకొని బాట విషయంలో విచారణ చేసి రైతులపై పెట్టిన కేసులు రద్దు చేసి మాకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి ఏ సి ఎస్ డైరెక్టర్ భూమయ్య, మాజీ సర్పంచ్ ఎల్లయ్య, మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 99 రోజుల ప్రజా పాలన-ప్రగతి నివేదిక విడుదల చేసిన సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

తలకొండపల్లి మండలంలోని జూలపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్ అధ్యక్షతన గ్రామసభ సమావేశం ఘనంగా నిర్వహించారు. 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ సభకు గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు మరియు అధికారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. దఈ సందర్భంగా సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్ మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలపడమే ధ్యేయమని, గత 99 రోజులుగా చేపట్టిన అభివృద్ధి పనుల ప్రగతి నివేదికను ప్రజల ముందు ఉంచారు. గ్రామసభలో చర్చించిన ముఖ్య అంశాలు (ఎజెండా): కంపోస్ట్ ఎరువుల తయారీ: గ్రామాల్లో లభించే వ్యర్థాలతో 4 రకాలుగా కంపోస్ట్ ఎరువులను ఎలా తయారు చేసుకోవాలో ప్రజలకు వివరించి, అవగాహన కల్పించారు. వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు: రాబోవు వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై చర్చించారు. ఇంకుడు గుంతల నిర్మాణం భూగర్భ జలాల పెంపుకై ప్రతి ఇంట్లోనూ తప్పనిసరిగా ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. హరితహారం ప్రణాళిక: 2026-27 సంవత్సరానికి గాను గ్రామంలో పెద్ద ఎత్తున ప్లాంటేషన్ (మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టేందుకు ప్రణాళికలను సిద్ధం చేశారు. పాల్గొన్న ప్రముఖులుఈ కార్యక్రమంలో, మండల ఏపీఎం రామస్వామి పంచాయతీ కార్యదర్శి విజయభాస్కర్, ఉప సర్పంచ్ ఇంద్రకంటి శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు. అలాగే వార్డు సభ్యులు సుమిత్ర-రాఘవేంద్ర, శోభ-అశోక్, అల్లాజీ గౌడ్, జగదీష్ గౌడ్, సంజీవ, సాయికుమార్, ఉన్నిఅమ్మ-లక్ష్మణ్, మరియు అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎం సునీత, ఆశా కార్యకర్తలు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నాగారం లో గ్రామసభ

**అగ్నిధారన్యూస్ కమన్పూర్**



సోమవారం నాగారం గ్రామంలో గ్రామ సభ పొనగంటి కుమార్ సర్పంచ్ అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వోడ్నాల శ్రీనివాస్. పాలక వర్గ సభ్యులు పంచాయతీ కార్యదర్శి రామ్మోహన్ కమాన్పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ రెవెన్యూ స్రవంతి అగ్రికల్చర్ కృషి విజ్ఞాన కేంద్రం రామగిరి శాస్త్రవేత్త వెంకన్న, ఏఈఓ శ్వేత ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ నుండి సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ కృష్ణ లైన్మెన్ శ్రీధర్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వర్క్ ఇన్స్పెక్టర్ సదానందం ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ప్రణవ్ ఏఎన్ఎం శ్యామల గౌరీ ఆశా వర్కర్లు అంగన్వాడి టీచర్లు మహిళా సంఘాల వివోఏలు మాజీ సర్పంచ్ లు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాల సమగ్రాభివృద్ధి



**ఎంపీడీఓనీ సన్మానించిన సర్పంచ్, వార్డు సభ్యులు**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

గ్రామాల అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకమని, ప్రజలు చైతన్యవంతంగా ముందుకు వస్తేనే ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు ప్రతి ఇంటికీ చేరుతాయని కల్వకుర్తి ఇంచార్జ్ ఎంపీడీఓ గాలి యాదయ్య పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి కార్యక్రమంలో భాగంగా సోమవారం కల్వకుర్తి మండలంలోని వెంకటాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో ప్రత్యేక గ్రామసభలను నిర్వహించారు. మండలంలోని వెంకటాపూర్, వెంకటాపూర్ తాండ, ఏలికట్ట, తోటపల్లి, బెక్కెర, వేపూర్ గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభల్లో ప్రజాపాలన ప్రగతి నివేదికను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కల్పన, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్య, ఆరోగ్య సేవలపై సమీక్ష నిర్వహించారు. గ్రామస్థులు తమ సమస్యలు, అవసరాలు, సూచనలను అధికారుల దృష్టికి తీసుకురాగా, వాటిని ప్రాధాన్యత ఆధారంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎంపీడీఓ హామీ ఇచ్చారు. గ్రామసభలు ప్రజలకు తమ అభిప్రాయాలను వెల్లడించే వేదికగా నిలుస్తాయని, ప్రభుత్వానికి ప్రజల మధ్య వారధిగా పనిచేస్తాయని ఆయన తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు కృషి చేస్తున్నారని, గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలు చురుకుగా పాల్గొనాలని ఎంపీడీఓ కోరారు. గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రత్యేక గ్రామసభల విజయవంత నిర్వహణ అనంతరం వెంకటాపూర్ గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్,వార్డు సభ్యులు,స్థానిక కాంగ్రెస్ నాయకులు గ్రామ కార్యదర్శి మరియు ఎంపీడీఓను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. గ్రామాభివృద్ధికి అధికారులు అందిస్తున్న సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, యువత, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైద్య శిబిరానికి విశేష స్పందన




**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి**

మండలంలోని కొత్తపల్లి గ్రామంలో సోమవారం కరీంనగర్ కు చెందిన మెడికవర్ హాస్పిటల్ సర్పంచ్ పేర్క రిబ్కా సంతోష్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించగా గ్రామ ప్రజలనుండి విశేష స్పందన వచ్చింది. ఈ సందర్భంగా డాక్టర్ ప్రవీణ్ రోగులకు బిపి,ఈసిజి షుగర్ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. దాదాపు 150 మందికి పరీక్షలు నిర్వహించగా, ఎక్కువగా ఇబ్బంది ఉన్న వారికి వైద్య పరీక్షల కోసం కరీంనగర్ కు సిఫార్సు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్, వార్డు సభ్యులు కనుకుంట్ల లక్ష్మీ,తాటిపాముల స్వరూప నర్సయ్య రాజమ్మ ,కలవేన సతీష్ మెడికవర్ సెంట్రల్ హెడ్ గుర్రం కిరణ్, మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, క్యాంప్ కోఆర్డినేటర్ వి. శ్రీకాంత్, సంజీవ్, వివోఏ కలవేన తిరుమల, సానవేన సంధ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పశు సంవర్ధక శాఖ మంత్రి నీ కలిసిన పాడి రైతులు



**పెండింగ్ పాల బిల్లులు వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ని హైదారాబాద్ లోని ఆయన కార్యాలయంలో విజయ డైరీ ఛైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసిన కల్వకుర్తి మండల పాడి రైతులు ఈ సందర్భంగా పాడి రైతుల సమస్యలు మరియు పాల బిల్లులు సకాలంలో చెల్లించాలని మంత్రి కి వినతి పత్రం అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, కల్వకుర్తి విజయ డైరీ అధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాస్ సెక్రెటరీ శ్రీనివాస్ యాదవ్. మార్చాలా అధ్యక్షుడు శ్రీశైలం తిమ్మినోనిపల్లీ అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి కల్వకుర్తి శేఖర్ రెడ్డి కలవడం జరిగింది.

## ముఖ్య మంత్రి సలహాదారుని కలిసిన మాజీ మండల అధ్యక్షుడు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య సలహాదారులు అరకర వేణుగోపాల్ ని హైదరాబాదులోనీ ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి పుష్ప గుచ్ఛం అందజేసిన తలకొండపల్లి మండల మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుజ్జుల మహేష్ అనంతరం తలకొండపల్లి మండలంలో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించి సహకరించాలని సూచించారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించడం జరిగింది.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**మృతి చెందిన మిత్రులకు నివాళులర్పించిన స్నేహితులు**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

ఊరుకొండ మండలంపరిధిలోని మాదారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000-2001 సంవత్సరంలో పదవ తరగతి బ్యాచ్‌కు చెంది నపూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళ నకార్యక్రమాన్ని శుభం ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించుకున్నారు. చేసినఉపాధ్యాయులసేవలనుస్మరించుకున్నారు. 25,సంవత్సరాలతర్వాతఒకచోటకలుసుకున్నస్నేహితులుతాముచదువుకున్నరోజులనుగుర్తుచేసుకుంటూఆనందంవ్యక్తంచేశారు. ఆ రోజుల్లో ఒకచోటచదువుకున్న నేడుఎక్కడెక్కడో స్థిరపడ్డఅందరం కలిసిమెలిసిఒకరి కష్టసుఖాలను మరొకరు పంచుకుంటూ,నిజమైన పేదవారికితోచిన ఆర్థిక సాయం అందిస్తూ చేయూతనివ్వాలని పలువురుఆకాంక్షించారు. చనిపోయిన మిత్రుల గుర్తింపులను స్మరించుకుంటూ,వారి ఆత్మలకు శాంతి కలగాలని మౌనంపాటించారు. ఈ కార్యక్రమంలో కుంబర్తి రామకృష్ణ, ఎండి ఖాజా మైనుద్దీన్, ప్రేమ్చందర్ రెడ్డి,రవీందర్ రెడ్డి,నరేందర్ గౌడ్,రమేష్ గౌడ్, బాలస్వామి, లాలయ్య గౌడ్,నాగార్జున,భాస్కర్, శ్రీనివాసులు, భాస్కర్,రహమత్ ఖాన్,అబ్దుల్ కాజా, కాజా,రమేష్,రాజేందర్ గౌడ్,చెన్నయ్య,నరసింహారెడ్డి, కొమ్ము శ్రీను,జగన్మోహన్ రెడ్డి,చంద్రమోహన్ రెడ్డి, గోవర్ధన్, రాఘవేందర్, కొండలయ్య,గోపాలకృష్ణ, మధుసూదన్ గౌడ్,శ్రీదేవి,భూదేవి,సరిత,పారిజాత, తస్లీమ్, సంతోష, రేణుక,మంజుల,రజిత,సునీత, పూర్వవిద్యార్థులుతదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభల ద్వారా ప్రజా సమస్యలు పరిష్కరించుకోవచ్చు..

**అధ్యక్షత వహించిన సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

తలకొండపల్లి మండలంలోని లింగారావుపల్లి గ్రామంలో సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన ప్రత్యేక గ్రామ సభ సమావేశం నిర్వహించబడినది. సభలో ఘన వ్యర్థాల నిర్వహణ వర్షాకాల సన్నాహక చర్యలు, పారిశుధ్యం, దోమల నివారణ, నీటి సంరక్షణ నిర్మాణాలు, ఇందిరమ్మ ఇండ్లు మరియు ఇతర గ్రామాభివృద్ధి కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించబడినది.

ఈ సందర్భంగా సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి అనేది అందరి బాధ్యత అని, ప్రతి గ్రామస్థుడు తన వంతు బాధ్యతను స్వీకరించి గ్రామ పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ మరియు అభివృద్ధి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని సహకరించాలని కోరినారు.ప్రత్యేక అధికారి తహసీల్దార్ రమేష్ ఓటరు జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమం గురించి వివరించి,



అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటరు వివరాలను నమోదు చేసుకోవడం, సవరణలు చేయించుకోవడం మరియు ప్రజాస్వామ్య వ్యవస్థలో భాగస్వాములు కావాలని సూచించినారు.సీఐ జానకిరామ్ రెడ్డి మద్యం దుర్వినియోగం, మాదక ద్రవ్యాల డ్రగ్స్ వల్ల కలిగే దుష్పరిణామాలు, యువతపై వాటి ప్రభావం గురించి అవగాహన కల్పించినారు. అదేవిధంగా సోషల్ మీడియా మోసాలు, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ ఫ్రాడ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, అంటూరు అనుమానాస్పద కాల్స్, లింకులు మరియు సందేశాలకు స్పందించవద్దని ప్రజలకు సూచించనారు. ఈ సమావేశానికి గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక అధికారి తహసీల్దార్ రమేష్, ఉప సర్పంచ్ వెంకట్ రెడ్డి యూపీఎస్ హెచ్ఎం కృష్ణారెడ్డి సీఐ జానకిరామ్ రెడ్డి ఎస్ఐ శేఖర్ వార్డు సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు, యువకులు మరియు గ్రామస్థులు హాజరయ్యారు.

# సుంకిరెడ్డి సహకారంతో ఉచిత పోలీస్ శిక్షణ స్టడీ మెటీరియల్ పంపిణీ

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

మాడుగుల మండల కేంద్రంలో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో నిర్వహిస్తున్న ఉచిత పోలీస్ శిక్షణ కేంద్రంలో అభ్యర్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ మాడుగుల మండల ఇన్‌చార్జ్ సూదిని జైపాల్ రెడ్డి పాల్గొని అభ్యర్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ అందజేశారు,ఈ సందర్భంగా సూదిని జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని,యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఉచిత పోలీస్ శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయడమే కాకుండా, నిపుణులైన అధ్యాపకులతో శిక్షణ,ఉచిత స్టడీ మెటీరియల్, అవసరమైన మార్గదర్శకత్వాన్ని కూడా అందిస్తున్నారని తెలిపారు, సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి నిత్యం యువతకు అండగా నిలుస్తూ, వారి ఉద్యోగ సాధన కోసం ఉపాధి వనరులను సమకూరుస్తు సేవలు అందించడం అభినందనీయమని,గ్రామీణ ప్రాంతాల్లోని పేద, మధ్యతరగతి



కుటుంబాల యువత కూడా పోటీ పరీక్షల్లో విజయం సాధించాలనే ఉద్దేశంతో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి చేపడుతున్న కార్యక్రమాలు ఎంతో మందికి ఆశాకిరణంగా మారాయని పేర్కొన్నారు,ఉద్యోగం సాధించి జీవితంలో స్థిరపడాలనే లక్ష్యంతో ఉన్న యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో శిక్షణ పొందితే తప్పకుండా విజయాన్ని అందుకోవచ్చని సూచిస్తూ ఈ సందర్భంగా మాడుగుల యువతకు ఇంత గొప్ప కార్యక్రమాన్ని అందించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు,

అభ్యర్థులు మాట్లాడుతూ, ఉచిత శిక్షణతో పాటు స్టడీ మెటీరియల్ అందించడం తమకు ఎంతో ఉపయోగకరంగా ఉందని తెలిపారు,ఆర్థిక ఇబ్బందుల కారణంగా మెటీరియల్ కూడా సమకూర్చుకోలేని విద్యార్థులకు గొప్ప అవకాశాన్ని సుంకిరెడ్డి అందిస్తున్నారని,యువత కోసం నిరంతరం గొప్ప కార్యక్రమాలు చేపడుతూ తమలాంటి నిరుద్యోగులకు అండగా నిలుస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు,లెక్చరర్ల బృందం తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ శేఖర్ గౌడ్‌కు ఎమ్మెల్యే పరామర్శ



అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

కడ్తాల్ మండలంలోని మైసిగండి గ్రామ మాజీ సర్పంచ్ శేఖర్ గౌడ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి ఆయనను పరామర్శించారు. ఆస్పత్రికి వెళ్లిన ఎమ్మెల్యే శేఖర్ గౌడ్ ఆరోగ్య పరిస్థితిని స్వయంగా తెలుసుకుని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా వైద్యులను అడిగి చికిత్స వివరాలను తెలుసుకున్న ఎమ్మెల్యే, శేఖర్ గౌడ్‌కు అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని సూచించారు. ఆయన ఆరోగ్యం త్వరగా మెరుగుపడి సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజా సేవల్లో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుండే శేఖర్ గౌడ్ త్వరగా కోలుకోవాలని పలువురు నాయకులు, కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే పరామర్శ పట్ల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రముఖులు పాల్గొని శేఖర్ గౌడ్ ఆరోగ్యం త్వరగా కుదుటపడాలని ఆకాంక్షించారు.

## నరహరి ఐఏఎస్ సేవలు చిరస్మరణీయం

**అంబేద్కర్ జన్మస్థల దర్శనానికి అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు: మధు**

అగ్ని ధార న్యూస్, (రామగుండం):



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జన్మస్థలమైన మౌ పట్టణాన్ని సందర్శించే అవకాశం కల్పించిన సీనియర్ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరికి ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మధు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, మధ్యప్రదేశ్ రాష్ట్రంలో జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వహించిన సమయంలో తమ విజ్ఞప్తిని మన్నించి, తన సొంత వ్యయంతో 33 మంది సామాజిక కార్యకర్తలకు అంబేద్కర్ జన్మస్థల సందర్శన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం గొప్ప విషయమని అన్నారు.ఈ పర్యటనలో పాల్గొన్న వారికి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జన్మించిన ఇల్లు, ఆయన బాల్య జీవితానికి సంబంధించిన చారిత్రక ప్రదేశాలు, స్మారక కేంద్రాలను సందర్శించే అవకాశం లభించిందన్నారు. అంబేద్కర్ జీవితం, ఆయన చేసిన సామాజిక ఉద్యమాలు, రాజ్యాంగ నిర్మాణంలో పోషించిన పాత్రను ప్రత్యక్షంగా తెలుసుకోవడం ఎంతో స్ఫూర్తిదాయకంగా నిలిచిందని పేర్కొన్నారు.అంబేద్కర్ స్మారక కేంద్రం అభివృద్ధికి నరహరి చేసిన కృషి ప్రశంసనీయమని, ఆ కేంద్రాన్ని దేశవ్యాప్తంగా గుర్తింపు పొందే స్థాయికి తీసుకెళ్లడంలో ఆయన పాత్ర విశేషమని కొనియాడారు. అలాగే మహాకాళేశ్వర్ జ్యోతిర్లింగ క్షేత్రం, ఇతర ప్రముఖ ఆధ్యాత్మిక, చారిత్రక ప్రదేశాలను సందర్శించే అవకాశం కూడా కల్పించడం అభినందనీయమన్నారు. సామాజిక చైతన్యం, చారిత్రక అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి అధ్యయన యాత్రలు ఎంతో ఉపయోగపడతాయని, భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ అవకాశాన్ని కల్పించిన పరికిపండ్ల నరహరి గారికి ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు మధు పేర్కొన్నారు.

## ముగిసిన వేసవి సంగీత నృత్య శిక్షణ శిబిరం



అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

కల్వకుర్తి పట్టణంలో జె ఎస్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో 30 రోజుల పాటు నిర్వహించిన , విద్యార్థుల వేసవి సంగీత, నృత్య శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమాన్ని ఆదివారం రాత్రి అట్టహాసంగా నిర్వహించారు. జె ఎస్ డాన్స్ స్టూడియో ఆధ్వర్యంలో శిక్షణ పొందిన, 200 మంది విద్యార్థులు వేడుకల్లో పాల్గొన్నారు. జె ఎస్ డ్యాన్స్ రాష్ట్రస్థాయి వేసవి శిక్షణ శిబిరం మాస్టర్ శేఖర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ శానవాజ్ ఖాన్, కౌన్సిలర్ బోడ నరసింహ, సీనియర్ జర్నలిస్ట్ దుబ్బ నాగేష్, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అమితంగా ఆకట్టుకున్నాయి.

## మృగశిర కార్తె ప్రారంభం..
## వ్యవసాయం పై రైతన్నల ఆశల పండుగ

**తొలకరి జల్లులతో వ్యవసాయ పనులకు శ్రీకారం**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)



హిందూ పంచాంగం ప్రకారం రోహిణి కార్తె ముగిసి, జూన్ 8 నుంచి మృగశిర కార్తె ప్రారంభమైంది. గ్రామీణ ప్రాంతాల్లో, ముఖ్యంగా రైతాంగానికి మృగశిర కార్తె ఎంతో ప్రాధాన్యమైన కాలంగా భావిస్తారు. ఈ కార్తె ప్రారంభంతోనే వర్షాకాలానికి నాంది పలుకుతుందని పెద్దలు చెబుతుంటారు. రోహిణి కార్తె సమయంలో తీవ్ర ఎండలు, ఉక్కపోతలు ప్రజలను ఇబ్బంది పెట్టగా, మృగశిర కార్తె రాకతో వాతావరణంలో మార్పులు చోటుచేసుకుంటాయి. ఆకాశం మేఘావృతమై, నైరుతి రుతుపవనాల ప్రభావంతో తొలకరి జల్లులు కురవడం ప్రారంభమవుతుంది. అనంతరం క్రమంగా వర్షాలు పెరిగి వ్యవసాయానికి అనుకూల పరిస్థితులు ఏర్పడతాయి. సూర్యుడు రోహిణి నక్షత్రం నుంచి మృగశిర నక్షత్రంలోకి ప్రవేశించే కాలాన్నే మృగశిర కార్తెగా పిలుస్తారు. ఈ ఏడాది మృగశిర కార్తె జూన్ 8 నుంచి జూన్ 22 వరకు కొనసాగనుంది. అనంతరం జూన్ 23 నుంచి ఆరుద్ర కార్తె ప్రారంభమవుతుంది. సంప్రదాయంగా ఆరుద్ర కార్తెలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని రైతులు విశ్వసిస్తారు. మృగశిర కార్తె ప్రారంభమైన వెంటనే రైతులు పొలాల్లో పనులు మొదలుపెడతారు. దుక్కి దున్నడం, భూమిని సాగుకు సిద్ధం చేయడం, విత్తనాల సేకరణ, విత్తనాలు నాటడం వంటి వ్యవసాయ కార్యకలాపాలు ఈ కాలంలో ఊపందుకుంటాయి. మృగశిరలో పడే వర్షాలకు విత్తనం వేస్తే పంటలు సమృద్ధిగా పండుతాయనే నమ్మకం తరతరాలుగా కొనసాగుతోంది. వ్యవసాయ ఆధారిత తెలంగాణ గ్రామాల్లో మృగశిర కార్తెను రైతన్నల ఆశల కార్తెగా పరిగణిస్తారు. తొలకరి వానల కోసం ఎదురు చూసే రైతులు, ఈ కార్తె ప్రారంభంతో మంచి వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షిస్తున్నారు.

## మృతుడి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటాం



**ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ద్యాప నిఖిల్ రెడ్డి**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

ఊర్కొండ మండలంలోని రేవల్లి గ్రామానికి చెందిన రంగ ప్రకాష్ అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ద్యాప నిఖిల్ రెడ్డి మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా 5000 అందజేశారు.ఈ కార్యక్రమంలో, రేవల్లి గ్రామ సర్పంచ్ రొద్ద బంగారు మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయ్యుబ్ పాష మరియు పి ఎ సి ఎస్ డైరెక్టర్ ఫరీద్ మరియు వార్డు సభ్యులు కర్రోళ్ల వెంకటయ్య,కాటమోని వెంకటయ్య,ఎర్రోళ్ల జంగయ్య,పోలె శంకర్ మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఖలీల్ ఖాన్,జంగి రెడ్డి,కర్రోల్ల పరశురాములు,రమేష్ మరియు కాంగ్రెస్ నాయకులు నాగయ్య, పాండు, తాజుద్దీన్,ఉస్మాన్, జంగయ్య,మాల కృష్ణయ్య, మర్రికంటి మహేష్,చంద్రయ్య, హనుమయ్య,బొందిలయ్య,ఆంజనేయులు,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ జర్నలిస్టు అవార్డు అందుకున్న రాజు



అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

కల్వకుర్తి పట్టణానికి చెందిన జ్యోతి రిపోర్టర్ రాజు ఉత్తమ జర్నలిస్టు అవార్డు అందుకున్నాడు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ని శ్రీకాళహస్తి లో శుక్రవారం జాతీయ తెలుగు సారస్వత పరిషత్తు మరియు జ్యోతి పత్రిక ఆధ్వర్యంలో నిర్వహించిన పర్యావరణ దినోత్సవ కవి సమ్మేళనం జాతీయ వాగ్దేవి పురస్కారాలు మరియు ఉత్తమ జర్నలిస్టులకు అవార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన సమావేశంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సలహాదారులు శాసనమండలి మాజీ చైర్మన్ మహమ్మద్ అహ్మద్ షరిఫ్ శ్రీకాళహస్తి దేవస్థానం చైర్మన్ కొట్టె సాయి కుమార్ చేతుల మీదుగా అవార్డును ప్రదానం చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ. ఎల్లప్పుడూ సమాజ హితం కోరుకునేవారు జర్నలిస్టులు మొదటివారని వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ అవార్డు అందుకున్న బోల్లె రాజును స్నేహితులు అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

## తలకొండపల్లి వయ పడకలు రహదారి కి మధ్యలో ఉన్న ముళ్ల చెట్లు తొలగింపు



**సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు కటికెల శేఖర్ యాదవ్**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

తలకొండపల్లి మండల కేంద్రం నుండి పడకలు గ్రామానికి వెళ్లే రహదారికి ఇరు వైపులా చెట్లు, కొమ్మలు, ముల్ల కంపలు, పెరగడంతో ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త తో సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్ రోడ్డుకు ఉన్నా చెట్లు, కొమ్మలు ముళ్లకంపలను తొలగించారు.ఈ సందర్భంగా పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్, ఉప సర్పంచ్ నూకం కోటేశ్వర్, వార్డు సభ్యులు పోతుంగటి కుమార్,పద్మ కిశోర్, ఇట్టామోని వెంకటేష్, పెరుమాళ్ళ జంగయ్య, తుమ్మ నర్సింహా, కాకర్ల శ్రీరాములు, దోమ మనోహర్ రెడ్డి, భాషమోని శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళాలు ఆర్థికంగా అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి

**డ్వాక్రా భవనానికి భూమి పూజ చేసిన సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

తలకొండపల్లి మండలంలోని జూలపల్లి గ్రామంలో మహిళా సంఘ భవన నిర్మాణానికి నాంది పలికిందని జులపల్లి గ్రామ సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్ అన్నారు. మండల పరిధిలోని జులపల్లి గ్రామంలోని డ్వాక్రా మహిళా సహకార సంఘం నూతన భవన నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, డ్వాక్రా మహిళలు ఆర్థికంగా ప్రగతి సాధించేలా అనేక పథకాలను రూపొందిస్తున్నట్లు చెప్పారు. మహిళల అభివృద్ధికే ఈ భవనం ఎంతగానో దోహదపడుతుందని, గ్రామంలో మహిళా సంఘాల కార్యకలాపాలకు ఇది కేంద్రబిందువుగా నిలుస్తుందని తెలిపారు. మహిళలు బ్యాంకుల ద్వారా రుణాలు పొంది స్వయం ఉపాధి యూనిట్లను నెలకొల్పి అంచలంచెలుగా ఉన్నత స్థాయికి చేరుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల ఏపీఎం రామస్వామి, ఉపసర్పంచ్ ఇంద్రకంటి శ్రీశైలం గౌడ్ , వార్డు సభ్యులు సుమిత్ర-రాఘవేంద్ర, శోభ-అశోక్, అల్లాజీ గౌడ్, జగదీష్ గౌడ్, సంజీవ,ఉనెమ్మ -లక్ష్మర్, మహిళా సంఘాల ప్రతినిధులు, శ్రీశైలం నర్సింహా చారి, గ్రామ పెద్దలు గోవర్ధన్, అశోక్, నరసింహ,సత్యం యాదయ్య, మరియు యువకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేయాలి

**క్లస్టర్ స్థాయి వార్డు సభలో డిప్యూటీ మేయర్ ఎల్లయ్య**

**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):**

కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ఆర్‌పీలు సమన్వయంతో పనిచేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలకు చేరేలా చూడాలని రామగుండం నగర డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య అన్నారు.ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం ఎన్‌టీపీసీ పీటీఎస్‌లోని కాకతీయ కల్యాణ మండపంలో 1, 2, 3, 4, 24 నుంచి 34వ డివిజన్లకు సంబంధించిన క్లస్టర్ స్థాయి వార్డు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి అర్హులకు ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

స్వచ్ఛ రామగుండం లక్ష్యంగా ఎమ్మెల్యే, మేయర్, ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి గత రెండు నెలలుగా వార్డుల్లో పర్యటిస్తూ పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. రాబోయే వర్షాకాలంలో ఎలాంటి విపత్తునైనా ఎదుర్కొనేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. పిల్లల్లో సెల్‌ఫోన్ వినియోగం పెరిగి వ్యసనాలకు దారితీస్తోందని, తల్లిదండ్రులు వారి అలవాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణశ్రీ మాట్లాడుతూ రుతుపవనాల ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తున్నట్లు తెలిపారు. వరద నీరు నిల్వ కాకుండా కాలువల పూడిక తొలగింపు, రహదారుల మరమ్మతులు, శిథిలావస్థలో ఉన్న భవనాల తొలగింపు, పైప్‌లైన్ లీకేజీల నివారణ వంటి చర్యలు చేపడుతున్నట్లు వివరించారు.ప్రజలు కాచి, చల్లార్చి, వడబోసిన నీటినే తాగాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి దోమల వ్యాప్తిని అరికట్టాలని సూచించారు. ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనల ప్రకారం చెత్తను తడి, పొడి, శానిటరీ, ఎలక్ట్రానిక్ వ్యర్థాలుగా వేర్వేరుగా అందించాలని కోరారు.



ఓటరు జాబితా సవరణ ప్రక్రియను జూన్ 15లోపు పూర్తి చేయాలని, వర్షాకాలంలో వరదల నివారణతో పాటు భూగర్భ జలాల పెంపు కోసం ఇంకుడు గుంతల నిర్మాణానికి ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. వనమహోత్సవం సందర్భంగా మొక్కల నాటేందుకు అనువైన ప్రదేశాలను గుర్తిస్తున్నట్లు పేర్కొన్నారు.సభలో ఏసీపీ ముదుత రమేష్ రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించగా, డీసీపీ బి. రామ్‌రెడ్డి మహిళల భద్రత కోసం పోలీసు శాఖ చేపడుతున్న చర్యలను వివరించారు. రామగుండం తహసీల్దార్ రవీందర్ ఓటరు జాబితా ప్రత్యేక సర్వేపై అవగాహన కల్పించారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారి అతుల్య అంటువ్యాధుల నివారణ చర్యలను వివరించగా, ఐసీడీఎస్ సీడీపీవో ఆలేఖ్య పటేల్ అంగన్‌వాడీ సేవలపై వివరించారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి, అసిస్టెంట్ కమిషనర్ సంపత్, ఏసీపీ శ్రీహరి, కార్పొరేటర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# హరీశ్‌రావుకు శ్రీధర్‌బాబు ఘాటు కౌంటర్

## రైతులు, సింగరేణిపై బీఆర్‌ఎస్ విమర్శలు తగవన్న మంత్రి

**అగ్ని ధార న్యూస్,( హైదరాబాద్):**

రైతులు, సింగరేణి అంశాలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు బీఆర్‌ఎస్‌కు లేదని రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. మాజీ మంత్రి హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలకు స్పందిస్తూ సోమవారం ఆయన పలు ప్రశ్నలు సంధించారు.ప్రస్తుత ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేని విధంగా మద్దతు ధరతో పాటు అర్హులైన రైతులకు రూ.500 బోనస్ అందిస్తూ ధాన్యం సేకరణ చేపడుతోందని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను దశల వారీగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగం క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోళ్లు నిర్వహిస్తోందన్నారు. రైతు భరోసా పథకాన్ని పారదర్శకంగా అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, రైతులకు ఉచిత విద్యుత్ నిలిపివేసే ఉద్దేశం లేదని స్పష్టం చేశారు. వ్యవసాయ రంగానికి మరింత నాణ్యమైన విద్యుత్ అందించడానికే రైతు డిస్కం ఏర్పాటు ప్రతిపాదన తీసుకొచ్చామని వివరించారు. సింగరేణి అంశంపై కూడా బీఆర్‌ఎస్ నాయకత్వంపై మంత్రి విమర్శలు గుప్పించారు. బొగ్గు గనుల కేటాయింపులు, బకాయిల చెల్లింపులు, కార్మిక సంక్షేమం, డిపెండెంట్ ఉద్యోగాలు, కొత్త గనుల ఏర్పాటు వంటి అంశాల్లో గత ప్రభుత్వ వైఖరిపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.




గత ప్రభుత్వం హయాంలో సింగరేణికి రావాల్సిన బకాయిలు చెల్లించకుండా ఆర్థిక భారం మోపిందని ఆరోపించారు. కోయగూడెం బ్లాక్–3, సత్తుపల్లి బ్లాక్–3 వంటి విలువైన బొగ్గు గనులు సింగరేణికి దక్కకుండా పోవడంతో సంస్థకు భారీ ఆదాయ నష్టం జరిగిందన్నారు.ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక సంక్షేమానికి ప్రాధాన్యం ఇచ్చిందని మంత్రి తెలిపారు. డిపెండెంట్ ఉద్యోగాల వయోపరిమితి పెంపు, ప్రమాద బీమా సౌకర్యాలు, కాంట్రాక్టు కార్మికులకు లాభాల వాటా, వైద్య సేవల విస్తరణ, సోలార్, థర్మల్ విద్యుత్ ప్రాజెక్టుల అభివృద్ధి వంటి చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. 2014 నుంచి సింగరేణిలో జరిగిన అక్రమాలపై విచారణకు తాము సిద్ధంగా ఉన్నామని మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు.

# మహిళల భద్రతకు సమాజం బాధ్యతగా ముందుకు రావాలి

**ప్రజాపాలన--ప్రగతి కార్యక్రమంలో అవగాహన సదస్సు**

**అగ్ని ధార న్యూస్ ,(రామగుండం) :**

మహిళల భద్రత, మైనర్ బాలికల రక్షణ, సైబర్ నేరాల నివారణలో సమాజం బాధ్యతగా వ్యవహరించాలని పెద్దపల్లి డీసీపీ బి. రామ్‌రెడ్డి అన్నారు. ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం ఎన్‌టీపీసీ కాకతీయ హాల్‌లో ఎన్‌టీపీసీ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

మహిళల భద్రతే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్న డీసీపీ, మైనర్ బాలికలు మోసపూరిత సంబంధాల బారినపడి ఇళ్ల నుంచి వెళ్లిపోతున్న ఘటనలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలను నివారించేందుకు కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాలు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలు, బాలికలు ఎదుర్కొనే సమస్యలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.గోదావరిఖని ఏసీపీ రమేష్ మాట్లాడుతూ వాతావరణ మార్పుల ప్రభావంతో తక్కువ సమయంలో భారీ వర్షాలు కురిసే పరిస్థితులు





ఏర్పడుతున్నాయని తెలిపారు. శిథిలావస్థలో ఉన్న భవనాలు, బలహీన నిర్మాణాలు ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రజాప్రతినిధులు, వాలంటీర్లు, కాలనీ నాయకులు తమ ప్రాంతాల్లో ప్రమాదకర భవనాలను గుర్తించి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు.

పిల్లల్లో సెల్‌ఫోన్ వినియోగం, సామాజిక మాధ్యమాల ప్రభావం, గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగం, సైబర్ నేరాలు ఆందోళనకరంగా మారుతున్నాయని పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లల కార్యకలాపాలపై పర్యవేక్షణ పెంచడంతో పాటు వారి మొబైల్ ఫోన్ వినియోగాన్ని పరిశీలించాలని సూచించారు.సమావేశంలో మహిళల భద్రత, మైనర్ బాలికల రక్షణ, సైబర్ నేరాల నివారణ, ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రత, మత్తు పదార్థాల దుష్పరిణామాలు, డీ–అడిక్షన్ కేంద్రాల సేవలపై అవగాహన కల్పించారు.

కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, డిప్యూటీ మేయర్, రామగుండం సీఐ కృష్ణకుమార్, గోదావరిఖని వన్‌టౌన్ సీఐలు ఇంద్రసేనారెడ్డి, అఫ్జాలుద్దీన్, ఎన్‌టీపీసీ ఎస్‌ఐ ఉదయ్‌కిరణ్, లచ్చన్న, రామగుండం ఎస్‌ఐ సంధ్యారాణి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేసిన ఆశవర్కర్లు

**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్**

మహమ్మదాబాద్ మండలంలోని నంచర్ల గ్రామంలో నాయకమ్మ చెరువు వద్ద ఉపాధి హామీ పనులు చేస్తున్న కార్మికులకు సోమవారం ఆశావర్కర్లు ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో కార్మికులు వడదెబ్బ, నీరసం వంటి సమస్యలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్లు ఎం.భారతమ్మ, వి. మౌనికలు కార్మికులకు ఓఆర్‌ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేసి వాటి వినియోగం పై వివరించారు. ఎండలో పనిచేసే సమయంలో తరచూ నీరు తాగడం, ద్రవాహారం తీసుకోవడం, తలకు రక్షణగా గుడ్డ లేదా టోపీ ధరించడం వంటి జాగ్రత్తలు పాటించాలని సూచించారు.



వడదెబ్బ లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని తెలిపారు. కార్మికుల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆశావర్కర్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కార్మికులు పాల్గొన్నారు.”

# అంబేద్కర్ విగ్రహం తొలగింపు దురదృష్టకరం

**వెంటనే పునఃప్రతిష్టించాలి: డా. మార్షల్ దుర్గం నగేష్**

**అగ్నిధార న్యూస్ (అశ్వాపురం):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని అధికారులు తొలగించడం తీవ్రంగా ఖండనీయమని సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. మార్షల్ దుర్గం నగేష్ అన్నారు.సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ దేశ ప్రజాస్వామ్యానికి, సామాజిక న్యాయానికి ప్రతీక అని, అలాంటి మహనీయుడి విగ్రహాన్ని రాత్రికి రాత్రే తొలగించడం దళిత, బహుజన వర్గాల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసే చర్య అని పేర్కొన్నారు.అంబేద్కర్ విగ్రహాల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం సమాజంలో అనవసర ఉద్రిక్తతలకు దారితీస్తుందని అన్నారు. విగ్రహాన్ని తొలగించడానికి గల కారణాలను ప్రజలకు వెల్లడించడంతో పాటు, సంబంధిత అధికారులు వెంటనే యథాస్థానంలో పునఃప్రతిష్ట చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా యంత్రాంగం ఈ అంశంపై స్పందించి సమస్యను సామరస్యపూర్వకంగా పరిష్కరించాలని కోరారు. డాక్టర్ అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి చెందిన నాయకుడు కాదని, దేశ ప్రజలందరికీ మార్గదర్శకుడని అన్నారు. అంబేద్కర్ ఆశయాల పరిరక్షణ కోసం సమతా సైనిక్ దళ్ నిరంతరం పోరాడుతుందని, దళితుల ఆత్మగౌరవానికి భంగం కలిగించే చర్యలను సహించబోమని డా. మార్షల్ దుర్గం నగేష్ హెచ్చరించారు.

# ‘దళితులు’ పదానికి రాజ్యాంగంలో గుర్తింపు లేదు

**‘షెడ్యూల్డ్ కులాలు’ అనే పదమే అధికారికం: బొమ్మెర శ్రీనివాస్**

**అగ్ని ధార న్యూస్,( కొత్తగూడెం):**



భారత రాజ్యాంగంలో “దళితులు” అనే పదానికి ఎక్కడా గుర్తింపు లేదని, రాజ్యాంగపరంగా “షెడ్యూల్డ్ కులాలు” (ఎస్‌సీలు) అనే పదమే అధికారికమని షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు బొమ్మెర శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 341 ప్రకారం రాష్ట్రపతి ఉత్తర్వుల ద్వారా గుర్తించబడిన కులాలను మాత్రమే షెడ్యూల్డ్ కులాలుగా పరిగణిస్తారని తెలిపారు. “దళితులు” అనే పదం సామాజిక, రాజకీయ ఉద్యమాల్లో విస్తృతంగా వినియోగంలో ఉన్నప్పటికీ, రాజ్యాంగం లేదా చట్టాల్లో ఆ పదానికి ప్రత్యేక నిర్వచనం లేదన్నారు.ఆర్టికల్ 17 ద్వారా అంటరానితనాన్ని పూర్తిగా రద్దు చేసి, దానిని చట్టరీత్యా నేరంగా ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. షెడ్యూల్డ్ కులాలకు విద్య, ఉపాధి, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు కల్పించడంతో పాటు వారి హక్కుల పరిరక్షణ కోసం ప్రత్యేక చట్టాలు అమలులో ఉన్నాయని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ (అత్యాచారాల నిరోధక) చట్టం--1989 వంటి కఠినమైన చట్టాలు అమలులో ఉన్నప్పటికీ, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి విషయంలో ప్రాంతాల పేరుతో వివక్ష చూపడం సరికాదన్నారు. రాజ్యాంగబద్ధ హక్కుల పరిరక్షణ కోసం అన్ని వర్గాలు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# మహిళల భద్రతకు షీ టీమ్స్ అండగా ఉంటాయి




**పెద్దంపేటలో అవగాహన సదస్సు**

**అగ్నిధార న్యూస్,( రామగుండం):**

మహిళల భద్రత, రక్షణ, సమస్యల పరిష్కారానికి షీ టీమ్స్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయని మంచిర్యాల జిల్లా షీ టీమ్ ఎస్‌ఐ ఉషారాణి తెలిపారు. ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం హాజీపూర్ మండలం పెద్దంపేట గ్రామ సభలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు.మహిళలు సమాజంలో, కార్యాలయాల్లో, సామాజిక మాధ్యమాల్లో ఎదుర్కొనే వేధింపులు ఆందోళనకరంగా మారుతున్నాయని పేర్కొన్నారు. కుటుంబ గౌరవం, భయం లేదా ఇతర కారణాలతో చాలామంది మహిళలు తమ సమస్యలను బయటపెట్టలేకపోతున్నారని తెలిపారు. అయితే మహిళల రక్షణ కోసం పోలీసు శాఖ, సంబంధిత చట్టాలు, షీ టీమ్స్ వంటి ప్రత్యేక విభాగాలు నిరంతరం సేవలందిస్తున్నాయని చెప్పారు.ప్రయాణాల సమయంలో, బస్‌స్టాప్‌లు, రైల్వే స్టేషన్లు, కాలనీలు, ఇతర బహిరంగ ప్రదేశాల్లో ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించడం, వెంబడించడం, అసభ్యకరంగా మాట్లాడడం, అసభ్య సైగలు చేయడం, వ్యక్తిగత సమాచారాన్ని దుర్వినియోగం చేసి వేధింపులకు పాల్పడడం వంటి సంఘటనలు ఎదురైతే ధైర్యంగా ఫిర్యాదు చేయాలని సూచించారు.ఇలాంటి వేధింపులకు గురైన మహిళలు రామగుండం షీ టీమ్ వాట్సాప్ నంబర్ 6303923700, మంచిర్యాల షీ టీమ్ నంబర్ 8712659385 లేదా డయల్--100కు సమాచారం అందించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ జాడి వెంకటేష్, వ్యవసాయ విస్తరణ అధికారి కొమురయ్య, పంచాయతీ కార్యదర్శి రూపాదేవి, షీ టీమ్ సిబ్బంది సతీష్, జ్యోతి, గ్రామ మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

# పెంచికల్ పేట లో గ్రామసభ

**అగ్నిధార న్యూస్ కమన్పూర్**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం గ్రామ పంచాయతీ పెంచికల్ పేట కమాన్పూర్ మండలంలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించి ప్రజలందరికీ వివిధ ప్రభుత్వ కార్యక్రమాలు, గ్రామాభివృద్ధి కార్యక్రమాలు ప్రజా సంక్షేమ పథకాలపై విస్తృతంగా అవగాహన కల్పించడం జరిగింది. ఈ గ్రామసభకు సర్పంచ్ పల్లె మాధవి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రెవెన్యూ కార్యాలయ సీనియర్ సహాయకులు, మెడికల్ ఆఫీసర్, వివిధ శాఖల అధికారులు, ఉప సర్పంచ్ చొప్పరి శేఖర్ , వార్డ్ సభ్యులు, అంగన్‌వాడీ టీచర్, ఆశా కార్యకర్తలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, యువకులు, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. గ్రామసభలో ప్రభుత్వ ఫ్లాగ్‌షిప్ కార్యక్రమాలు, ఓటరు జాబితా ప్రత్యేక సవరణ, ఎల్‌నినో సంసిద్ధత, వర్షాకాల ముందస్తు చర్యలు, సీజనల్ వ్యాధుల నివారణ, సాగునీటి నిర్వహణ, విద్యుత్ సరఫరా, తాగునీటి సరఫరా, పథకం తదితర అంశాలపై చర్చించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. అలాగే సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్--2026 గురించి ప్రజలకు వివరించి, ప్రతి ఇంటి వద్ద చెత్తను నాలుగు రకాలుగా వేరుచేసి గ్రామపంచాయతీ సిబ్బందికి అందించాలని సూచించారు.



# హరీష్ రావు మాటలు..! అబద్ధాల మూటలు...!!

**రుణమాఫీ గురించి మాట్లాడే అర్హత లేదు..**
**రైతన్నలకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ దే.**
**ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నాం..**
**వరి వేస్తే ఉరే అన్న మీరు రైతుల గురించి మాట్లాడుతున్నారా..**
**రైతు పక్షపాతి రేవంత్ రెడ్డి ..**
**మళ్ళీ కాంగ్రెస్ పార్టీయే అధికారంలోకి వస్తుంది.. రేవంత్ రెడ్డినే ముఖ్యమంత్రి..**
**ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు..**





అగ్నిధారన్యూస్ ( పెద్దపల్లిజిల్లా )

జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్స్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు మీడియా సమావేశం నిర్వహించారు..

**మీడియా సమావేశంలో మాట్లాడుతూ..**

ఆదివారం హరీష్ రావు మాట్లాడిన మాటలన్నీ అబద్ధాలే అని సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ప్రభుత్వ విప్ విజయరమణ రావు తీవ్రంగా ఖండించారు. అబద్ధాలను పదే పదే చెప్పడం హరీష్ రావు నైజం అన్నారు. బిఆర్ఎస్ కల్లబొల్లి మాటలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక బిఆర్ఎస్ నాయకులు నోరు పారేసుకుంటున్నారన్నారు. గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులకు రుణమాఫీ చేయకుండా రైతన్నలను బ్యాంకులో డిఫాల్టర్లుగా మిగిల్చారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు వరంగల్ డిక్లరేషన్ ద్వారా ఇచ్చిన హామీ మేరకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసి రైతులకు అండగా నిలబడ్డామని గుర్తు చేశారు. గతంలో వరి వేస్తే ఉరే అన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు రైతు సంక్షేమం గురించి మాట్లాడుతుంటే హాస్యాస్పదంగా ఉందని అన్నారు. ఈ యాసంగి సీజన్లో కేంద్ర ప్రభుత్వం 51 లక్షల టన్నుల కొనుగోలుకు అనుమతులు ఇస్తే మా ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ఇప్పటివరకు 70 లక్షల మెట్రిక్ టన్నుల పైచిలుకు ధాన్యాన్ని కొనుగోలు చేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. ఈ సీజన్లో రాష్ట్రంలో మొక్కజొన్న పంట అధికంగా పండినప్పటికీ కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు అనుమతులు ఇవ్వకపోయినా తమ ప్రభుత్వం సుమారు 3500 కోట్ల బడ్జెట్ కేటాయించి మక్కలను కొనుగోలు చేశామని ఆ డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేశామని ఇవన్నీ హరీష్ రావు కి కనబడటం లేదా అని విమర్శించారు. సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఇక నైనా అబద్దాల మాటలు మానుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు పక్షపాతి అని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు వెన్నుదన్నుగా ఉంటుందని బిఆర్ఎస్ పార్టీ లాగ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేయదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు పండించిన పంటలో గింజ కటింగ్ లేకుండా కొనుగోలు చేస్తున్నామన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి రెండు రోజుల్లోనే రైతు ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నామని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ హయంలో రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలో క్వింటాలుకు పది కిలోల వరకు కోతలు విధించి వారి నడ్డి విరిచారని గుర్తు చేశారు. హరీష్ రావు ధాన్యం ఇంకా కొనుగోలు కేంద్రాల్లోనే ఉందని అంటుంటే విడ్డూరంగా ఉందని అలాగే కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎ ఒక్క మంత్రి కూడా కొనుగోలు కేంద్రాలను సందర్శించడం లేదని మాట్లాడుతుంటే హాస్యాస్పదంగా ఉందని ఇటీవలే పెద్దపల్లి నియోజకవర్గంలోని పెద్దకలవల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్వయంగా పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , జిల్లా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు , మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మేము అందరూ కలిసి సందర్శించడం జరిగిందని కొనుగోళ్ల గురించి సమీక్షా సమావేశం కూడా నిర్వహించడం జరిగిందని ఇవన్నీ బిఆర్ఎస్ నాయకుల కళ్ళకు కనబడడం లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ తానే ఇంజనీర్ గా, హరీష్ రావు అసిస్టెంట్ ఇంజనీర్ గా వ్యవహరించి లక్ష కోట్ల ప్రజా ధనాన్ని వృథా చేసి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేస్తే అది చివరికి కూలేశ్వరం అయిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో కట్టిన ఎల్లంపల్లి ప్రాజెక్టు కానీ జూరాల ప్రాజెక్టు కానీ కడెం ప్రాజెక్టు కానీ ఇతర ప్రాజెక్టులు ఇప్పటి వరకు చెక్కు చెదరకుండా ఉన్నాయని ఇవి చాలావ కాంగ్రెస్ పార్టీ నిబద్దత గురించి అని అన్నారు. ఇకనైనా కేసీఆర్ వారి కుటుంబ సభ్యులు అబద్దాల మాటలు మానుకొని అవసరమైతే హుందాగా ప్రభుత్వానికి సలహాలు ఇవ్వాలని సూచనలు చేశారు. ఈ మీడియా సమావేశంలో మున్సిపల్ చైర్మన్, నూగిళ్ల మల్లయ్య వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, ప్రకాష్ రావు, మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ సీనియర్ నాయకులు గోపగాని సారయ్య గౌడ్ సందనవేణి రాజేందర్ సుధాకర్ రెడ్డి, బూతగడ్డ సంపత్ సయ్యద్ మస్రత్ బొడ్డుపల్లి శ్రీనివాస్, నాంసాని శ్రీనివాస్ పలు గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యారన్.. యాతన..

## సిరిసిల్లలో కాకుండా వేములవాడలో నూలు డిపో!

**రాజన్న సిరిసిల్ల :** కాంగ్రెస్ పాలనలో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ ఆగమవుతున్నది. బతుకమ్మ చీరలను బంద్ పెట్టిన ప్రభుత్వం, ఇప్పుడు నూలు అందించడంలోనూ నిర్లక్ష్యం చూపుతున్నది. వస్త్ర పరిశ్రమకు కేంద్రమైన సిరిసిల్లలో కాకుండా.. వేములవాడలో టెస్కో ఆధ్వర్యంలో యారన్ డిపో (నూలు బ్యాంక్) ఏర్పాటు చేయడంతో అనుకున్న లక్ష్యం నెరవేరడం లేదు. యారన్ సమయానికి అందివ్వక పోవడంతోపాటు ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో వస్త్రోత్పత్తి నిలిచిపోతున్నది. దీంతో వస్త్రోత్పత్తిదారులు, మ్యాక్స్ సొసైటీల నిర్వాహకులు ఇబ్బందులు పడాల్సి వస్తున్నది. దీని ప్రభావం నేతన్నలపై పడి ఉపాధి దెబ్బతింటున్నది. తాజా తెలుగు వార్తలు



**కాంగ్రెస్ హయాంలో అందని యారన్**

నేతన్నలున్న సిరిసిల్లలో కాకుండా ప్రభు త్వ విప్ ఆది శ్రీనివాస్ నియోజకవర్గం వేములవాడలో ప్రభుత్వం యారన్ డిపో ఏర్పాటు చేసింది. మరమగ్గాలు, చేనేత సహకార సంఘాల కోసం పెట్టిన ఈ డిపోను టెస్కో నిర్వహిస్తున్నది. దీన్ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించడం గమనార్హం. ప్రభుత్వ ఆర్డర్లకు 10 శాతం చెల్లింపుతో, 90శాతం క్రెడిట్‌పై యార న్ అందించడం ఈ డిపో ఉద్దేశం. 90శాతం క్రెడిట్‌ను బిల్లులు విడుదలయ్యాక, వాటిని ఆ బిల్లుల్లో కట్ చేసుకొని, మిగతా బిల్లులను నే తన్నలకు చెల్లించాలి. డిపోను వేములవాడలో ఏర్పాటు చేయడం, సకాలంలో యారన్ ఇవ్వకపోవడంతో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ మ్యాక్స్ సొసైటీ నిర్వాహకులు, యజమానులు, ఆసాములు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. యారన్ కోసం డీడీలు కట్టి వేచిచూడాల్సి వ స్తున్నదని, రవాణా భారం అదనంగా పడుతున్నదని వాపోతున్నారు. నూలు సాయం సమయానికి అందక, బయట అధిక ధరలు పెట్టలేక ఆర్డర్ల వస్త్రోత్పత్తికి తీవ్ర విఘాతం కలుగుతున్నదంటున్నారు. పెట్టుబడి సైతం లేక ఆసాములకు లబ్ధి చేకూరకుండా పోతున్నదని వి చారం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వ అప్పులు

**నిలిచిన వస్త్రోత్పత్తి**

ప్రభుత్వ ఆర్డర్లు ఖరారయ్యాక టెస్కో ఆధ్వర్యంలో నూలు కొనుగోలుకు టెండర్లు పిలుస్తారు. అందులో అవకాశం దక్కించుకున్న సంస్థల ప్రతినిధులు మాత్రమే యారన్ డిపోకు నూలు సరఫరా చేస్తున్నారు. వస్త్రోత్పత్తిదారులు తయారు చేసిన వస్త్రాన్ని టెస్కోకు అందిస్తే, యారన్ 90 శాతం బిల్లును మినహాయించుకొని మిగతా డబ్బులను తిరిగి చెల్లిస్తుంది. ఇప్పటివరకు ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతోపాటు ఇటీవల మళ్లీ ఇందిర మహిళా శక్తి చీరల ఆర్డర్లు ఇచ్చినప్పటికీ యారన్ ఇవ్వకపోవడంతో చీరల తయారీ నిలిచిపోయింది. మే నెలలో ఆర్డర్లు ఇచ్చిన సర్కార్ జూలై 31వరకు గడువు ఇచ్చింది. ఇప్పటివరకు సరిపడా నూలు అందకపోవడంతో వస్త్రోత్పత్తిదారులు, మ్యాక్స్ సొసైటీల నిర్వాహకులు దిక్కులు చూస్తున్నారు. ఇదిలావుండగా యారన్ డిపోలో యారన్ కిలోకు అధికంగా రూ.30 వరకు ధర ఉండటంతో కొందరు యజమానులు ఇతర మార్కెట్లలో కొనుగోలు చేసి వస్త్రోత్పత్తి చేస్తున్నారు. కానీ, చిన్న, మధ్య తరహా ఆసాములు యారన్ అందక చీరల తయారీని చేయలేకపోతున్నారు. నూలు బ్యాంక్ ఏర్పాటు చేసినప్పటికీ సిరిసిల్ల నేతన్నలకు ఎలాంటి ఉపయోగం లేకపోవడంతో యారన్ బ్యాంక్ నిరుపయోగంగా మారింది. ప్రభుత్వ ఆర్డర్లకే యారన్ డిపో నుంచి నూలు అందించాల్సి ఉన్నా.. అది కూడా అందుబాటులో లేదు. బహిరంగ మార్కెట్‌లో యారన్ రేటు అమాంతం పెరుగడం, యారన్ డిపో నుంచి నూలు అందకపోవడంతో వస్త్రోత్పత్తి ముందుకు సాగడం లేదు.

**కేసీఆర్ హయాంలో సిరులఖిల్లాగా..**

కేసీఆర్ పాలనలో అప్పటి చేనేత, జౌళిశాఖ మంత్రి కేటీఆర్ కృషితో సిరిసిల్ల సిరులఖిల్లాగా మారింది. ఎన్నో సంక్షేమ పథకాలు, రుణాలు, చేతినిండా పనితో నేతన్నలకు భరోసా దొరికింది. ప్రభుత్వ ఆర్డ ర్లు, బతుకమ్మ చీరల తయారీతో వస్త్ర పరిశ్రమ కళకళలాడింది. బతుకమ్మ చీరలకు సైతం నేతకార్మికులకు 10శాతం యారన్ సబ్సిడీని అందించింది. కార్మికుడు నేసిన ప్రతిమీటర్ బట్టకూ రూ.1.42 పైసలు అందించి అండగా నిలిచింది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితి మారింది. ప్రభుత్వం నేతన్నలపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నది. వచ్చీ రాగానే కేటీఆర్‌పై అక్కసుతో ప్రభుత్వ ఆర్డర్లు, బతుకమ్మ చీరల తయారీని నిలిపివేసింది. ఏడాదిన్నరపాటు పనులు లేక తీవ్ర ఇబ్బందుల్లో పరిశ్రమ సంక్షోభంలో చిక్కింది. ఆర్థిక ఇబ్బందులు, చేతినిండాపనులు లేకపోవడంతో సుమారు 15 మంది నేతకార్మికులు సైతం ఆత్మహత్యలు చేసుకున్నారు. ఈ పరిస్థితుల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, కార్మిక సంఘాల నాయకులు ఒత్తిడి, నేతల ఆందోళనలతో ప్రభుత్వం అనివార్యంగా అరకొర ఆర్డర్లు ఇచ్చింది. ఇందిరా మహిళా శక్తి ఆర్డర్లు అందించింది. రూ.50 కోట్ల కార్పస్ ఫండ్‌తో ప్రభుత్వ ఆర్డర్లకు నూలు సాయం అందించేందుకు 2024 నవంబర్‌లో వేములవాడలో తెలంగాణ రాష్ట్ర చేనేత, మరమగ్గాల పారిశ్రామికుల సహకార సంఘం లిమిటెడ్ (టెస్కో) ఆధ్వర్యంలో యారన్ డిపోను సైతం ఏర్పాటు చేసింది. ఏడాది గడిచిందో లేదో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ఇచ్చిన ప్రభుత్వ ఆర్డర్లను రద్దు చేసింది. కమీషన్లకు కక్కుర్తిపడి టెండర్ల ద్వారా వస్త్రాల సేకరణ చేసేందుకు మొగ్గుచూపింది. ఇటీవలే మళ్లీ రెండో విడత ఇందిరా మహిళ శక్తి చీరల తయారీ ఆర్డర్లను ఇచ్చింది. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ఇచ్చిన ఆర్డర్లకు యారన్ డిపో నుంచి నూలు అందక, చీరల తయారీ సందిగ్ధంలో పడింది.

## నిలోఫర్‌లో వైద్యులు నిరసన

**హైదరాబాద్ :** నిలోఫర్ ఆస్పత్రిలో పీజీ వైద్యుడిపై రోగి సహాయకుడి దాడి చేయడాన్ని నిరసిస్తూ, పీజీ వైద్యులు విధులు బహిష్కరించి ఆందోళనకు దిగారు. మూడు రోజులక్రితం డాక్టర్స్ పై దాడి జరిగినా అధికారులు, పోలీసులు పట్టించుకోలేదని వారన్నారు. పిజి విద్య విద్యార్థులపై రోగి సహాయకులు దాడి చేయడాని నిరసిస్తూ...దాడి చేసిన నిందితులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. శ్వాస సంబంధిత వ్యాధితో బాధపడుతున్న బాలికను ఆసుపత్రికి తీసుకొచ్చారు. వచ్చిన మొదటి రోజునుండి బాలిక తాలూకు కుటుంబసభ్యులు ఐసీయూలో పదుల సంఖ్యలో వచ్చి తీవ్ర ఇబ్బందులు పెట్టారు. శని వారం అర్ధరాత్రి రోగి సహాయకుడు ఐసీయూలోకి వచ్చి వాగ్వాదం చేసి డాక్టర్ పై రోగి సహాయకుడు దాడికి దిగారు. వెంటనే స్పీఎఫ్ పోలీసులకు పిర్యాదు చేసారని అన్నారు. ఎస్పిఎఫ్ పోలీసులు డాక్టర్స్ కు కాకుండా దాడికి పాల్పడిన వారికే మద్దత్తు పలకడానికి పిజి వైద్యులు తీవ్రంగా ఖండించారు నాంపల్లి పోలీసులకు పిర్యాదు చేసిన ...అప్పటికి పోలీసులు పట్టించుకోకపోవడం తో పిజి వైద్యులు వీధులు బహిష్కరించి ఆందోళ చేపట్టారు.

## బోల్లారం లో చైన్ స్నాచింగ్

**మేడ్చల్ :** బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలో తెల్లవారుజామున చోరీ కలకలం రేపింది. చింతల బజార్ గంగపుత్ర సంఘం వెనుక కాలనీలో ఘటన జరిగింది. ఇంటి ముందు వాకిలి ఊడుస్తున్న మహిళపై దుండగుడి దాడి జరిగింది. ముఖంపై మత్తు పౌడర్ చల్లి బంగారు పుస్తెలతాడు అపహరణ జరిగింది. బాధితురాలు రాంప్రసాద్ భార్య.. సుమారు 7 తులాల బంగారం చోరీ అయింది. సమాచారం అందుకున్న వెంటనే బొల్లారం పోలీసులు ఘటనాస్థలికి చేరుకున్నారు. సీసీ కెమెరాల ఫుటేజీ ఆధారంగా దుండగుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## తమను దూషించిన వారు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి.

**కార్మికులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలి.**
**లేనిపక్షంలో రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తాం.**

తమను దూషించిన సెంట్రింగ్ కార్మిక సంఘాల పై చర్యలు తీసుకోవాలంటూ మేడ్చల్ జిల్లా ఘట్కేసర్‌లో భవన నిర్మాణ కార్మికులు, మేస్త్రీల సంఘం ఆధ్వర్యంలో ఆగ్రహం వ్యక్తమైంది. పోచారం పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో కార్మికులు సోమవారం భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. నిర్మాణ రంగంలో రక్తాన్ని చెమటగా మార్చే కార్మికులను దళారీలు, మోసగాళ్లు అంటూ సెంట్రింగ్ కార్మిక సంఘాలు చేసిన అనుచిత వ్యాఖ్యలపై కార్మిక లోకం భగ్గుమంది. భవన నిర్మాణ కార్మికుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా మాట్లాడితే సహించేది లేదని మేస్త్రీల సంఘం నేతలు హెచ్చరిస్తున్నారు. ఘట్కేసర్ సర్కిల్, 8వ డివిజన్ పోచారం పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో సోమవారం ఉదయం నుంచే వాతావరణం వేడెక్కింది. తమను దుర్భాషలాడిన సెంట్రింగ్ సంఘాల వారికి వ్యతిరేకంగా కార్మికులు రోడ్లపైకి వచ్చి భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గృహకల్ప కాలనీ భవన నిర్మాణ కార్మికులు, మేస్త్రీల సంఘం అధ్యక్షుడు తిరుమలయ్య మాట్లాడుతూ... రాత్రింబవళ్లు కష్టపడి భవనాలు నిర్మించే కార్మికులను కొందరు నోటికొచ్చినట్లు దూషించడం దారుణమన్నారు. ఈ నిరసన కేవలం కాలనీకే పరిమితం కాదని, రాష్ట్ర రాజధాని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న మహా ధర్నాకు మద్దతుగా ఈ ర్యాలీ చేపట్టామని నేతలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మేస్త్రీల సంఘం పెద్దలు, కార్మిక సంఘాల నేతల సూచనల ప్రకారం... న్యాయం జరిగే వరకు వెనకడుగు వేసే ప్రసక్తే లేదని, అవసరమైతే నిర్మాణ పనులన్నింటినీ బంద్ చేసి నిరసనను ఉధృతం చేస్తామని కార్మిక నేతలు ఘాటుగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అవునా నిర్మాణ కార్మికుల మేస్త్రి సంఘం ఉపాధ్యక్షుడు కీల భాస్కర్, ప్రధాన కార్యదర్శి మద్దూరి శ్రీను, కోశాధికారి ఈ. ఉపేందర్, ప్రచార కార్యదర్శి ఎం. శేఖర్ మరియు కమిటీ సలహాదారులు ఎస్.కె. ఆలీ భాయ్, సైదులు, డి.వి. కృష్ణ మరియు భవన నిర్మాణ కార్మికులు మేస్త్రిలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అత్యాధునిక సౌకర్యాలతో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

లోయర్ ట్యాంక్‌బండ్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవన్ ప్రాంగణంలో అత్యాధునిక సౌకర్యాలతో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఈ ప్రాజెక్టు కోసం ప్రభుత్వం రూ.110 కోట్లు కేటాయించగా, అందులో తొలి విడతగా రూ.50 కోట్లు విడుదల చేసినట్లు వెల్లడించారు. సోమవారం అంబేద్కర్ భవన్‌ను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యే ముఠా గోపాల్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ప్రియాంక అలాతో కలిసి పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. సెల్లార్, గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు పది అంతస్తుల్లో నిర్మించనున్న ఈ నాలెడ్జ్ సెంటర్ నిరుపేద విద్యార్థులకు ఉన్నత స్థాయి శిక్షణ అందించే కేంద్రంగా రూపుదిద్దుకుంటుందని భట్టి తెలిపారు. ఇందులో శిక్షణ తరగతులు, ఆధునిక డిజిటల్ లైబ్రరీ, వివిధ దేశాల నుంచి వచ్చే ప్రతినిధులతో సెమినార్లు, చర్చా కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులు, యువతకు విజ్ఞానాన్ని పంచుతామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలోనూ అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లను ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆయన పేర్కొన్నారు. సామాజికంగా వెనుకబడిన వర్గాల విద్యా, ఉపాధి అవకాశాల విస్తరణకు ఈ కేంద్రాలు దోహదపడతాయని అన్నారు. అదే విధంగా, నింబోలి అడ్డలోని ఎస్సీ హాస్టల్‌ను ఆధునికీకరిస్తున్నామని, దానికి “బాబు జగ్జీవన్ రామ్ భవన్”గా నామకరణం చేయనున్నట్లు డిప్యూటీ సీఎం వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## శంకర విద్యాలయ స్కూల్ తొలగించాలి.

శక్తి సాయి నగర్ లో శంకర విద్యాలయ స్కూల్ ఏ యూనిట్ ఆఫ్ శాండిల్య ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్కూల్ ను తక్షణమే కాలనీ నుంచి తొలగించాలని శక్తి సాయి నగర్ కాలనీవాసులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఉదయం శంకర విద్యాలయ స్కూల్ ఎదుట కాలనీవాసులు పెద్ద ఎత్తున చేరి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు కాలనీవాసులు మాట్లాడుతూ గత ఆరు నెలల నుంచి స్కూలు ఇక్కడ ఏర్పాటు చేయొద్దని పోరాటాలు చేస్తున్నామని గుర్తు చేశారు. ఈ క్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాధికారి డీఈఓ, మండల అధికారి ఎంఈఓ కు సైతం ఫిర్యాదులు చేసినట్లు వివరించారు. తాము ఎన్ని ఫిర్యాదు చేసినా కూడా అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. స్కూల్ ని ఇక్కడ ఏర్పాటు చేయడం వల్ల కాలనీవాసులకు పెద్ద ఎత్తున ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాపోయారు. కాలనీలో రెసిడెన్షియల్ అనుమతి తీసుకొని నిర్మించిన భవనంలో కమర్షియల్ గా స్కూల్ ఏర్పాటు చేయడం కూడా చట్ట విరుద్ధమని దీనిపైన కూడా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణమే స్కూలును కాలనీ నుంచి తీసివేయాలని లేనియెడల పెద్ద ఎత్తున కాలనీవాసులు అందరం నిరసన కార్యక్రమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు.

## నిరుద్యోగులతో చెలగాటమాడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

**హైదరాబాద్ :** సిపిఎం ఆధ్వర్యంలో రెండు రోజుల యువజన సమ్మేళనం జరగనుంది. ఈ నెల 16, 17 తేదీల్లో కొత్తపేటలోని బాబు జగ్జీవన్ రామ్ హాలులో యువజన సమ్మేళనం జరగనుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. కక్రోజ్ పార్టీ పేరుతో యూత్ నిరసన వ్యక్తం చేస్తుంది. ఈ సమ్మేళనంలో యువజన సమస్యలపై చర్చించడంతోపాటు భవిష్యత్తు కార్యచరణ. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువత భవిష్యత్ పై దృష్టి పెట్టటడంలేదు. ప్రభుత్వం రంగంలో 60లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. ఏడాదికి 2లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఇవ్వలేదు. ప్రభుత్వ రంగ సంస్థలు ప్రయివేటు పరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయి. రైల్వేస్ లో 10లక్షల ఖాళీలు ఉన్నాయి. రాజీవ్ యువ వికాసం ప్రకటించి దానికి నిధులు కేటాయించటం లేదు. నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నాయి. ఎస్సీ ఎస్టీసంక్షేమం నిర్వీర్యం అయ్యాయని ఆయన ఆరోపించారు..

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com